నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

నేడు నల్లమలలో పర్యటించనున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ , జులై 4 : నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో, టెంపుల్, రివర్ టూరిజం సమూహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది.

నల్లమలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం జూలై 5, 6వ తేదీల్లో నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్‌లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయనున్నారు.

మన్ననూర్‌లోని ఈఈసీ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సెంటర్, బయో ల్యాబ్, వ్యూ పాయింట్, కదలైవనం సందర్శన, బెహ్రూపూర్ ఆలయ దర్శనం, మల్లెల తీర్థం జలపాతం, వజ్రాల మడుగు, అక్టోపస్ వ్యూ పాయింట్ సందర్శన, జూలై 6న.. అక్కమాంబ బిల్లం, రివర్ బోటింగ్, మద్దిమడుగు ఆంజనేయస్వామి దర్శనం, గీసుగండి రివర్ పాయింట్, గున్నంపేట, రాయలగండి, అంతర్‌గంగా సందర్శన, మన్ననూర్ జంగిల్ రిసార్ట్, ప్రతాపరుద్రుని కోటను సందర్శిస్తారు.

చురక

అవినీతి పడగ నీడ
అంతం ఒక వట్టి మాట
అధికారం పవళించే
అందులోనే ప్రతీచోట.

క్విడ్ ప్రోలు విరాళాలు
కమిషన్ల దందా బాట
కంచే చేను మేసె చోట
కాదా నీతి నీటి మూట

-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శుక్రవారం 5-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:263 పేజీలు:6 వెల: రూ.1/-

జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్.. ప్రమాణం చేయించిన గవర్నర్

న్యూఢిల్లీ, జులై 4 :జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ సీవీ రాధాకృష్ణన్ సోరెన్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకు ముందు ఆయనను కూటమి నేతలు లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నుకున్నారు. చంపై సోరెన్ బుధవారం సీఎం పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి ఆయనకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఆ తర్వాత హేమంత్ సోరెన్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించారు. సోరెన్ సీఎంగా ప్రమాణం ప్రమాణం చేయడం ఇది మూడోసారి. కేవలం సోరెన్ మాత్రమే ప్రమాణస్వీకారం చేయగా.. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగనున్నది.

ఆ తర్వాత మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎం పదవి నుంచి వైదొలిగిన చంపై సోరెన్ ఇకపై కోఆర్డినేషన్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారనున్నారు. నిన్న జరిగిన జార్ఖండ్ ముక్తి మోర్చా సమావేశంలో శాసనసభాపక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను నియమించాలని నిర్ణయించారు. కాంగ్రెస్ జార్ఖండ్ ఇన్‌చార్జి గులాం అహ్మద్ మీర్‌తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, హేమంత్ సోరెన్ సోదరుడు బసంత్ సోరెట్, భార్య కల్పనా సోరెన్ సమావేశానికి హాజరయ్యారు. భూ కుంభకోణం కేసులో దాదాపు ఐదునెలల తర్వాత మాజీ సీఎం హేమంత్ సోరెన్ జూన్ 28న జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కేసులో ఆయన జనవరి 31న అరెస్ట్ కాగా.. హేమంత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

ఈ నెల 8, 9 తేదీలలో రష్యాను సందర్శించనున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8, 9 తేదీలలో రష్యాను సందర్శించనున్నారు. 22వ భారత్–రష్యా వార్షిక సదస్సులో ఆయన పాల్గొని ఉభయ దేశాల మధ్య కొనసాగుతున్న బహుముఖ సంబంధాలను సమీక్షించనున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ(ఎంఇఎ) గురువారం ప్రకటించింది. రష్యా పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోడీ ఆస్ట్రియాకు పయనమవుతారని ఎంఇఎ తెలిపింది. గడచిన 41 సంవత్సరాలలో భారత ప్రధాని ఆస్ట్రియాను సందర్శించడం ఇదే మొదటిసారి. గత ఐదేళ్లలో రష్యాను సందర్శించడం మోడీకి ఇదే మొదటి సారి.2019లో ఆయన చివరిసారి రష్యాను సందర్శించారు. రష్యాలోని వ్లాదివోస్తోక్ నగరంలో జరిగిన ఆర్థిక సదస్సులో ఆయన పాల్గొన్నారు. రష్యా, భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై రెండు దేశాల అగ్రేతలు చర్చలు జరిపే ప్రధాన వేదికగా వార్షిక సదస్సును పరిగణిస్తారు. ఇప్పటి వరకు 21సార్లు వార్షిక సదస్సులు భారత్, రష్యాలో ఒవ దేశం తరువాత మరో దేశంలో జరుగుతున్నాయి. 2021 డిసెంబర్ 6న న్యూఢిల్లీలో జరిగిన 21వ వార్షిక సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాల్గొన్నారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైన తర్వాత మొదటిసారి భారత ప్రధాని మోడీ రష్యాను సందర్శించనుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రష్యా నుంచి ప్రధాని మోడీ ఆస్ట్రియా వెళతారు.జులై 9, 10 తేదీలలో ఆయన ఆస్ట్రియాలో ఉంటారు. ఆస్ట్రియా రిపబ్లిక్ అధ్యక్షుడు అలెక్జాండర్ వాన్ డెర్ బెలెన్‌తో ప్రధాని మోడీ భేటీ అవుతారు. ఆస్ట్రియా చాన్సలర్ కార్ల్ నెహమ్మర్‌తో కూడా మోడీ చర్చలు జరుపుతారని ఎంఇఎ తెలిపింది. అంతేగాక భారత్, ఆస్ట్రియాకు చెందిన వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి ప్రధాని మోడీ, ఆస్ట్రియా చాన్సలర్ ప్రసంగిస్తారని ఎంఇఎ పేర్కొంది. మాస్కోతోపాటు ఆస్ట్రియా రాజధాని వియన్నాలో నివసిస్తున్న భారతీయ సమాజాన్ని ప్రధాని మోడీ కలుసుకుంటారని తెలిపింది.

తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం.. టార్చిలైట్ వేసినా కనిపించదు- రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 4 :తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం అయిందని, ఇక ఆ పార్టీ టార్చిలైట్ వేసి వెతికినా కనిపించదని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఢిల్లీలో నేడు ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి మీడియాతో మాట్లాడుతూ, ఆ పార్టీ పుట్టిన 25 ఏళ్లలో ఇంతటి దీనావస్థలో ఎప్పుడూ లేదన్నారు. ఇక బీఆర్ఎస్ గత చరిత్రే? భవిష్యత్తు లేదని జోస్యం చెప్పారు. కెసిఆర్ ఏదో మాట్లాడుతుంటాడరని, ఆలా ఆయన తృప్తి పడ్డాల్సేదేనని అన్నారు.

ఇక బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇంకా ప్రేమ తగ్గినట్లుగా లేదని ఎద్దేవా చేశారు. అసలు కేసీఆర్ పట్ల బీజేపీ నేతలు, ఈటలకు సానుభూతి ఎందుకో చెప్పాలన్నారు. ఈటల ఇప్పటికీ కేసీఆర్‌నే తన నాయకుడిగా అనుకుంటున్నట్లుగా ఉన్నారని చురక అంటించారు. బీజేపీ నేతలు ఫిరాయింపులపై మాట్లాడటం విడ్డూరమన్నారు. 11 రాష్ట్రాల్లో బీజేపీ ఎంతోమందిని చేర్చుకొని అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో చెప్పాలన్నారు.

తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని తాము ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి కోరినట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర పెద్దలను కలిశామన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకేనని.. ఆ తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాలన్నారు. సత్సంబంధాలు కొనసాగాలని.. అందుకే కేంద్రమంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం పని చేయాలనే ఆకాంక్షతో కేంద్రమంత్రులను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ ఎదుర్కొంటున్న పలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష పదవి బాల్ ఏఐసీసీ పరిధిలో.. మంత్రి వర్గ విస్తరణపై తాను ఎప్పుడూ తేదీని ప్రకటించలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందని చెప్పారు. తన పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఈ నెల 7న ముగియనున్నాయని, అందుకే కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాలని ఏఐసీసీ పెద్దలను కోరినట్లు చెప్పారు. ఇప్పుడు ఈ అంశం ఏఐసీసీ కోర్టులో ఉందన్నారు.

ఉత్తరాఖండ్‌ను ముంచెత్తుతున్న వర్షాలు

-దాదాపు 100 రహదారులు మూసివేత

- నీట మునిగిన శివుడి విగ్రహం

డెహ్రాడూన్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోర్‌గఢ్, ఉదమ్‌సింగ్ నగర్‌తోపాటు కుమాన్ తదితర ప్రాంతాల్లో మరో వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు.డెహ్రాడూన్, తేహ్రీ, హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా, అలకనంద, భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లో నీరు భారీగా ప్రవహిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను ఆనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసివేశారు.

నీట మునిగిన శివుడి విగ్రహం

గత 24 గంటల్లో అల్మోరా లోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మిమీ వర్షపాతం నమోదైంది. లోహఘట్ లో 59.మిమీ, చంపావత్‌లో 45 మిమీ, కాశీపుర్‌లో 42 మిమీ, హల్‌ద్వానీలో 31 మిమీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్రప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటు చేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈ నేపథ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నైనితాల్, పౌడీ జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.ఎలాంటి విపత్తు తలెత్తినా, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను జిల్లా మెజిస్ట్రేట్స్ ఆదేశించారు. గంగా, సరయూ నదులు ప్రమాదకర స్థాయికి కొంచెం దిగువన ప్రవహిస్తుండగా, అలకనంద, మందాకిని, భాగీరథి నదులు ఇప్పటికే ఆ స్థాయిని దాటేశాయి. మరోవైపు గోమతి,కాళీ,గౌరీ,శారద నదుల ప్రవాహం కూడా భారీగా పెరుగుతోంది. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడడంతో బద్రీనాథ్, యమునోత్రి, ధర్చులా , తవాఘాట్ జాతీయ రహదారుల పైనా రాకపోకలు నిలిచి పోయాయి.

జీహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆకస్మికంగా తనిఖీలు

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. కూకట్ పల్లి, జెఎన్ టీయు, మూసాపేట్, భరత్ నగర్ లో రైతు బజార్ ప్రాంతాల్లో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై చెత్త తొలగించకపోవడంతో అధికారులపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధుల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చెత్తను తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గార్బేజ్ వల్నరేబుల్ పాయింట్ తొలగింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి.. పీఎంకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

-హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి..
-తెలంగాణకు 25లక్షల ఇళ్లు మంజూరు చేయండి..
-రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలు కేటాయించండి..
-విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి..
-ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 4 : సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాన మంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు.

కోచ్ ఫ్యాక్టరీ.. ఐఐఎం...

ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఇండియా సెమికండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలని ప్రధాన మంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సెమీ కండక్టర్ ఫ్యాబ్స్‌ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నట్లు మోదీకి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయా కంపెనీల ప్రతిపాదనలు ప్రస్తుతం ఇండియా సెమికండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నందున, ఇండియా సెమికండక్టర్ మిషన్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

తెలంగాణకు ఇళ్లు కేటాయించండి..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ (పీఎంఏవై) తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో 3కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల విధివిధానాలను రూపొందించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

.బీఆర్‌జీఎఫ్ నిధులు రూ.1800 కోట్లు ఇవ్వండి..

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (బీఆర్జీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకు అయిదేళ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్కో ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేశారని, 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి బీఆర్‌జీఎఫ్ కింద తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

రక్షణ శాఖ భూముల బదిలీ చేయండి..

రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్-నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్లు నిర్మించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఆ కారిడార్లతో పాటు హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్ (ఆర్ఐసీ) కి లీజుకు ఇచ్చిన 2,462 ఎకరాల భూములను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు.

బయ్యారంలో ఉక్కు కర్మాగారం..

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయని, వెంటనే ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి..

భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.

ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చును ఇవ్వడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్‌మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారులుగా..

తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల-పెద్దపల్లి-కాటారం, దిండి- దేవరకొండ-మల్లెపల్లి-నల్గొండ, భువనగిరి- చిట్యాల, చౌటుప్పల్ అమన్‌గల్-షాద్ నగర్-సంగారెడ్డి, మరికల్-నారాయణపేట రామనముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల మంత్రాలయం, మన్నెగూడ- వికారాబాద్-తాండూరు- జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల- కామారెడ్డి- ఎల్లారెడ్డి-పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు-గద్వాల-రాయచూరు, కొత్తపల్లి-హుస్నాబాద్- జనగాం- హైదరాబాద్, సారపాక- ఏటూరు నాగారం, దుద్దెడ- కొమురవెల్లి- యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్ రోడ్డు, జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

తెలంగాణ నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు రేవంత్ వినతి

న్యూఢిల్లీ, జులై 4 : రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్ మరియు సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడా నికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరి జ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయిం చాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సవయంలో త

భూమి కుతకుత ఉడుకుతోందా?!

(కోపర్నికస్ క్లైమెట్ ఛేంజ్ సర్వీస్, ప్రపంచ వాతావరణ సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక ఆధారంగా)

వాతావరణ ఉష్ణోగ్రతల నమోదు చరిత్రలో జూలై 2023 తొలి మూడు వారాల్లో ప్రపంచంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయని, రానున్న కాలాల్లో భూమి వెడెక్కడానికి బదులు భూగోళం మరుగుతున్నదని, గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) దశ నుంచి గ్లోబల్ బాయిలింగ్ (భూమి మరగడం) దశకు చేరుతున్నదనే అత్యంత ప్రమాదకర వార్తను కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీసెస్ (సి3ఎస్)తో కలిసి ప్రపంచ వాతావరణ సంస్థ(వరల్డ్ మెటీరొలాజికల్ ఆర్గనైజేషన్, డబ్ల్యూఎంఓ) సంయుక్తంగా వెల్లడించడం నేడు పర్యావరణ నిపుణులు ప్రేమికుల్లో చర్చనీయాంశంగా మారింది. ఉత్తర అమెరికా, ఏసియా, యూరోప్ ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీయడంతో పాటు కెనడా, గ్రీస్, అల్జీరియా, ఇటలీ, స్పెయిన్ లాంటి దేశాల్లో విపరీతమైనా కార్చిచ్చుల కారణంగా జూలై 2023లో భూమి కుతకుత ఉడకడం ప్రారంభమైనట్లు భావించాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియా గుటేర్రస్ కూడా ప్రపంచ మానవాళిని హెచ్చరిస్తున్నారు.

ప్రమాదకర పరిస్థితుల్లో ధరణి:

జూలై 2023 తొలి మూడు వారాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు కూడా అత్యధికంగా రికార్డు కావడం వల్ల మంచు కొండలు వేగంగా కరగడం జరుగుతున్నదని, ఈ తీవ్ర వడగాలుల పరిణామాలు ప్రపంచ మానవాళికే కాకుండా సకల జీవకోటి ఉనికికి కూడా ముప్పు పొంచి ఉన్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. జూలై 2019లో సగటు వాతావరణ ఉష్ణోగ్రతలు 16.63 డిగ్రీల సెల్సియస్ నమోదు కాగా 2023 జూలై తొలి 23 రోజుల్లో సగటున 16.95 డిగ్రీలు రికార్డు కావడం తీవ్రమైన అంశంగా గమనించాలి. తర్పన్ సిటీ, చైనాలో 16 జూలై 2023న అత్యధికంగా 52.2 డిగ్రీలు, ఇటలీలో 48.2 డిగ్రీలు, అల్జీరియాలో 48.7 డిగ్రీలు, టునీసియాలో 49.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం భూగోళ మంటలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నదని నిపుణులు వాపోతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతలతో 100 మిలియన్ల మానవాళి ప్రమాదకర పరిస్థితుల్లో మగుతున్నట్లు తెలుస్తున్నది.

వాతావరణ ప్రతికూల విపత్తు:

భూగోళానికి ప్రమాదకర విపత్తు పొంచి ఉందని, రానున్న వేసవి సీజన్లు మండనున్నాయని, దీనంతటికీ కారణం మానవాళి చేస్తున్న అనాలోచిత/స్వార్థపూరిత తప్పిదాలే అని గొంతెత్తి అంతర్జాతీయ వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరించడం జరుగుతోంది. ముఖ్యంగా ఉత్తర అమెరికా, ఆసియా, ఆఫ్రికా, యూరోప్ దేశాలు ఈ విపరీత ఉష్ణోగ్రతల నమోదుకు భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని కళ్లు తెరవాలని సూచిస్తున్నారు. భూగోళ ఉష్ణోగ్రతలు క్రమంగా, వేగంగా పెరగడంతో ధరణి పెనెంలోంచి పొయ్యిలో పడనుందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. జూలై 02, 2023 రోజు ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు, జూలై తొలి మూడు వారాలు కూడా గతం కన్న అత్యధికంగా రికార్డు కావడంతో 'హాటెస్ట్ డే/హాటెస్ట్ త్రీ వీక్స్'గా పిలువబడుతున్నది. పారిశ్రామిక విప్లవానికి పూర్వంతో పోల్చితే జూలై 2023లో ప్రపంచ సగటు ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీ సెల్సియస్ కన్న అధికంగా నమోదు కావడం గమనించారు. ప్రపంచ సగటు వాతావరణ ఉష్ణోగ్రతల్లో గతంలో జూలై 2019 అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేయగా నేడు ఆ స్థాయిని దాటి 2023 జూలై ప్రపంచ వాతావరణ ఉష్ణోగ్రతలు చరిత్రలోనే అత్యధిక వేడిని నమోదు చేయడం భయాన్ని కలిగిస్తున్నది.

మానవజన్య ఉద్గారాలు:

రికార్డు బ్రేకింగ్ అత్యధిక ఉష్ణోగ్రతలను నమోదు చేస్తున్న జూలై 2023కి ప్రధాన కారణం మూనవజన్య ఉద్గారాలే(ఆంత్రొపోజెనిక్ ఎమిషన్స్) అని తేల్చారు. భూతాపస్థితి నుంచి భూమి కుతకుత ఉడికే దుస్థితికి చేరడంతో కోట్ల విశ్వ మానవాళి ప్రభావితం కావడం గమనించామని నివేదిక వెల్లడిస్తున్నది. వాతావరణ ప్రతికూల మార్పులకు ప్రధాన కారణాలుగా శిలాజ ఇంధన ఉద్గారాలు, అడవుల నరికివేత, అపరిమిత కార్చిచ్చులు, పశుసంపద పోషణలు, పవర్ ప్లాంట్లు, వాహన రద్దీ, హద్దులు దాటి సముద్ర ఆహార వేట, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, వాల్కనోల విస్ఫోటనాలు, అతి మైనింగ్ క్రియలు లాంటివి పేర్కొనవచ్చు. వాతావరణ మార్పులు విలాసం కాదని, అది ప్రాణికోటి ఉనికికి కనీస అవసరమని బుద్ధి తెచ్చుకోవలసిన సమయం ఆసన్నమైంది. ఈ విపరీత ఉష్ణోగ్రతల నమోదు జూలై 2023తో ఆగదని, రానున్న సమీప ఐదేళ్ల భవిష్యత్తులో క్రమంగా పెరుగుతూ మరింత అధికంగా నమోదు కావచ్చని కూడా హెచ్చరించడం జరుగుతున్నది.

డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

రెండు సభలు 100 శాతంపైగా తగు వినియోగం

న్యూఢిల్లీ, జులై 4 :18వ లోక్‌సభకు సాధారణ ఎన్నికల తర్వాత, లోక్‌సభ మొదటి సెషన్, 264వ రాజ్యసభ సెషన్‌లు వరుసగా జూన్ 24, 27 తేదీలలో వరుసగా సమావేశం ప్రారంభం అయ్యాయి. లోక్‌సభ నిన్న, 2 జూలై, 2024న వాయిదా పడింది. రాజ్యసభ ఈరోజు 3 జూలై, 2024న వాయిదా పడింది.

న్యూఢిల్లీలో ఈరోజు విలేకరుల సమావేశంలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కిరణ్ రిజిజు ఈ పార్లమెంట్ సమావేశాల వివరాలను వెల్లడించారు. లోక్‌సభ లో మొదటి రెండు రోజులు 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణం/ప్రతిజ్ఞ కోసం ప్రత్యేకంగా కేటాయించారని, సెషన్‌లో మొత్తం 542 మంది సభ్యులలో 539 మంది ప్రమాణం/ప్రతిజ్ఞ చేసారని ఆయన వెల్లడించారు.

ప్రమాణం/ప్రతిజ్ఞ సులభతరం కోసం, భారత రాష్ట్రపతి రాజ్యాంగం లోని ఆర్టికల్ 95(1) ప్రకారం ప్రొటెం స్పీకర్‌గా శ్రీ భర్తృహరి మెహతాబ్‌ను రాష్ట్రపతి నియమించారు. శ్రీ సురేష్ కోడికున్నిల్, శ్రీ రాధా మోహన్ సింగ్, శ్రీ ఫగ్గన్ సింగ్ కులస్తే, శ్రీ టి.ఆర్. బాలు, శ్రీ సుదీప్ బందోపాధ్యాయ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 99 కింద సభ్యులు ప్రమాణం/ధృవీకరణను చేసే మరియు సభ్యత్వం పొందే వ్యక్తులు.

జూన్ 26, 2024న, లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరిగింది. లోక్‌సభ సభ్యుడు శ్రీ ఓం బిర్లా మూజువాణి ఓటు ద్వారా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అదే రోజు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ లోక్‌సభకు తన మంత్రిమండలిని పరిచయం చేశారు.

2024 జూన్ 27న, సమావేశమైన పార్లమెంట్, రాజ్యాంగంలోని ఆర్టికల్ 87 కింద ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు, ప్రభుత్వం గతంలో సాధించిన విజయాల వివరాలను తెలియజేస్తూ, దేశ భవిష్యత్తు అభివృద్ధికి సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను కూడా వివరించారు.జూన్ 27, 2024న, ప్రధాన మంత్రి తన మంత్రిమండలిని రాజ్యసభకు పరిచయం చేశారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ 28 జూన్ 2024న ఉభయ సభల్లో ప్రారంభం కావాల్సి ఉంది. లోక్‌సభలో, అంతరాయాల కారణంగా, ఈ అంశంపై చర్చ 1 జూలై 2024న మాత్రమే ప్రారంభం అయింది. లోక్‌సభలో ఎంపీ శ్రీ అనురాగ్ ఠాకూర్, చర్చను ప్రారంభించగా, ఎంపీ ఎం. బన్సూరి స్వరాజ్, చర్చను బలపరిచారు. మొత్తం 68 మంది సభ్యులు చర్చలో పాల్గొనగా, 50 మందికి పైగా సభ్యులు తమ ప్రసంగాలను సభ టేబుల్‌పై ఉంచారు అంటే సభకు సమర్పించారు. జూలై 2, 2024న 18 గంటలకు పైగా చర్చ జరిగిన తర్వాత ప్రధానమంత్రి చర్చకు సమాధానమిచ్చారు. లోక్‌సభలో దాదాపు 34 గంటలపాటు 7 సిట్టింగ్‌లు జరిగాయి. ఒక రోజు పూర్తిగా పోయినప్పటికీ ఉత్పాదకత 105 శాతం ఉంది.రాజ్యసభలో, రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చను ఎంపీ శ్రీ సుధాంశు త్రివేది ప్రారంభించారు, దీనిని 28 జూన్ 2024న ఎంపీ శ్రీమతి కవితా పాటిదార్ బలపరిచారు. మొత్తం 76 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. 3 జూలై, 2024న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దీనికి 21 గంటల కంటే ఎక్కువ సమయం ఇచ్చారు. రాజ్యసభ మొత్తం ఉత్పాదకత 100 శాతం పైగా ఉంది.

గత సంవత్సరం తో పోలిస్తే 2024 జూన్ లో బొగ్గు ఉత్పత్తి లో విశేష వృద్ధి

న్యూఢిల్లీ,జులై 4 :భారతదేశం లో బొగ్గు ఉత్పత్తి 2024 జూన్ లో 84.63 మెట్రిక్ టన్నుల కు (ఎమ్ టి) (తాత్కాలికం) చేరుకొంది. మునుపటి సంవత్సరం లో ఇదే కాలం లో 73.92 మెట్రిక్ టన్నులు గా ఉన్న బొగ్గు ఉత్పత్తి స్థాయి తో పోలిస్తే ఇది 14.49 శాతం వృద్ధి కి సమానం. 2024 జూన్ లో, కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) 63.10 ఎమ్ టి ల (తాత్కాలికం) మేరకు బొగ్గు ఉత్పత్తిని సాధించింది; గత సంవత్సరం 57.96 ఎమ్ టి గా ఉన్న బొగ్గు ఉత్పత్తి తో పోలిస్తే 8.87 శాతం వృద్ధి ని ఇది సూచిస్తున్నది. దీనికి అదనంగా, కేప్టివ్/ ఇతర సంస్థల బొగ్గు ఉత్పాదన 2024 జూన్ లో 16.03 ఎమ్ టి (తాత్కాలికం) స్థాయి లో ఉంది. ఇది పూర్వపు సంవత్సరం ఇదే కాలం లోని 10.31 ఎమ్ టి లతో పోల్చి చూసినప్పుడు 55.49 శాతం వృద్ధి ని ప్రతిబింబిస్తున్నది.

భారతదేశం యొక్క బొగ్గు రవాణా 2024 జూన్ నెల లో 85.76 ఎమ్ టి (తాత్కాలికం) స్థాయి కి చేరుకొంది; క్రితం సంవత్సరం ఇదే కాలం లో నమోదు అయిన బొగ్గు రవాణా 77.86 ఎమ్ టి గా ఉండగా, ప్రస్తుతం పెరుగుదల 10.15 శాతం ఉందన్న మాట. సిఐఎల్ 2024 జూన్ లో 64.10 ఎమ్ టి (తాత్కాలికం) బొగ్గు ను రవాణా చేసింది. ఇది మునుపటి సంవత్సరం జూన్ మాసం లో ఈ సంస్థ రవాణా చేసిన 60.81 ఎమ్ టి తో పోల్చి చూసినప్పుడు 5.41 శాతం వృద్ధి తాజా గా చోటు చేసుకొంది. దీనికి అదనంగా కేప్టివ్/ ఇతర సంస్థల డిస్‌పాచ్ లు జూన్ లో 16.26 ఎమ్ టి (తాత్కాలికం) గా నమోదు అయి, పూర్వపు సంవత్సరం లోని 11.30 ఎమ్ టి స్థాయి కంటే 43.84 శాతం అధికం గా ఉంది.

దీనికి అదనం గా, బొగ్గు వ్యాపార సంస్థల వద్ద ఉన్న నిలవలు 2024 జూన్ నెలాఖరు నాటికి గమనించ దగినంత గా పెరిగి 95.02 ఎమ్ టి కి (తాత్కాలికం) చేరాయి. ఈ పరిణామం బొగ్గు రంగం లో పటిష్టమైన పనితీరు ను మరియు ప్రభావశీలత్వాన్ని చాటిచెప్తూ, ఆకర్షణీయమైనటువంటి 41.68 శాతం వార్షిక వృద్ధి రేటు ను సూచించింది.

రైతుల పరిహారం చెల్లింపు కేసులో కాగజ్ నగర్ ఆర్డీవో ఆఫీసు జప్తు..

ఆదిలాబాద్, జులై 4 : నిర్వాసిత రైతుల పరిహారానికి సంబంధించి కేసులో ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా కాగజ్‌నగర్ ఆర్డీవో ఆఫీస్ చరాస్తులను కోర్టు ఉత్తర్వుల మేరకు గురువారం జప్తు చేశారు. ఆర్డీవో సురేష్ కుమార్ జోక్యం చేసుకుని సినీయర్ సివిల్ జడ్జితో మాట్లాడి గడువు కోరడంతో జప్తు నిలిపి వేశారు. కాగజ్ నగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పీపీ రావు ప్రాజెక్టు ముంపు కింద హత్తిని గ్రామానికి చెందిన 132 ఎకరాల భూమిని రైతులు కోల్పోవాల్సి వచ్చింది. 14 ఏళ్లు గడిచినా ప్రభుత్వం పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు హైకోర్టును ఆశ్రయించగా మూడు నెలల్లో పరిహారం రూ .5 కోట్ల 33 లక్షల 10 వేలు బాధితులకు అందించాలని గత ఏడాది జూలై 27వ తేదీన హైకోర్టు తీర్పునిచ్చింది.

అయితే ఇంతవరకు పరిహారం రాకపోవడంతో రైతులు మళ్లీ కోర్టును ఆశ్రయించారు.

రెవెన్యూ అధికారుల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆర్డీఓ ఆఫీసు చరాస్తులను జప్తు చేయాలని ఆసిఫాబాద్ సీనియర్ సివిల్ జడ్జి ఈ ఏడాది జూన్ 27వ తేదీన తీర్పునిచ్చారు.

దీంతో జిల్లా కోర్టు అధికారులు గురువారం కాగజ్నగర్ ఆర్డీవో ఆఫీసు ఫర్నిచర్, కుర్చీలు, టేబుళ్లు, బీరువాలు, కంప్యూటర్లు సీజ్ చేసి ట్రాక్టర్లలో ఎక్కిస్తుండగా.. వెంటనే ఆర్డీవో సురేష్ కుమార్ కోర్టు అధికారులతో మాట్లాడి రెండు నెలల గడువు కోరారు. రెండు నెలల్లో 5 కోట్ల 33 లక్షల పరిహారాన్ని బాధిత రైతులందరికీ అందిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో కోర్టు అధికారులు జప్తును నిలుపు చేశారు.

జూన్‌లో 135.46 మెట్రిక్ టన్నుల సరుకు లోడింగ్‌ను సాధించిన భారత రైల్వే

న్యూఢిల్లీ, జులై 4 :2024 జూన్ నెలలో 135.46 మెట్రిక్ టన్నుల సరుకు లోడింగ్ భారత రైల్వే సాధించింది. ఈ విషయంలో జూన్ 2023లో సాధించిన 123.06 మెట్రిక్ టన్నులతో పోల్చితే 10.07 శాతం వృద్ధి నమోదు చేసింది. 2023 జూన్‌లో సరుకు రవాణా ఆదాయం రూ.13,316.81 కోట్లు కాగా.. దీనితో పోల్చితే 11.12 శాతం వృద్ధితో 2024 జూన్‌లో రూ.14,798.11 కోట్ల సరుకు రవాణా ఆదాయం పొందింది.

బొగ్గులో 60.27 మెట్రిక్ టన్నులు (దిగుమతి చేసుకున్న బొగ్గు మినహా), దిగుమతి చేసుకున్న బొగ్గులో 8.82 మెట్రిక్ టన్నులు, ఇనుప ఖనిజంలో 15.07 మెట్రిక్ టన్నులు, పిగ్ ఐరన్ ఉ అంతిమ స్టీల్‌లో 5.36 మెట్రిక్ టన్నులు, సిమెంట్‌లో 7.56 మెట్రిక్ టన్నులు(క్లింకర్ మినహా), క్లింకర్‌లో 5.28 మెట్రిక్ టన్నులు, ఆహారధాన్యాలలో 4.21 మెట్రిక్ టన్నులు, ఎరువులలో 5.30 మెట్రిక్ టన్నులు, మినరల్ ఆయిల్‌లో 4.18 మెట్రిక్ టన్నులు, కంటైనర్లలో 6.97 మెట్రిక్ టన్నులు, ఇతర వస్తువుల్లో 10.06 మెట్రిక్ టన్నుల లోడింగ్‌ను భారత రైల్వే జూన్ 2024లో సాధించింది.

''హంగ్రీ ఫర్ కార్గో'' అనే మంత్రాన్ని అనుసరించి, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి, పోటీ ధరల వద్ద సేవలను మెరుగుపరచటానికి భారత రైల్వే నిరంతర ప్రయత్నాలు చేసింది.

చురుకైన విధాన రూపకల్పన మద్ధతుతో వినియోగదారు కేంద్రీకృత విధానం, వ్యాపారాభివృద్ధి యూనిట్‌ల పని.. భారత రైల్వే ఈ మైలురాయిని అందుకునేందుకు ఉపయోగపడ్డాయి.

కేంద్ర సమాచార కమిషన్ పనితీరు, పురోగతిని ఉన్నత స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు వివరించిన ప్రధాన సమాచార కమిషనర్

న్యూఢిల్లీ, జులై 4 :ఈరోజు ఢిల్లీలో జరిగిన కేంద్ర సమాచార కమిషన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ "సమాచార హక్కు (ఆర్.టి.ఐ) దరఖాస్తులలో దాదాపుగా 100 శాతం పరిష్కరించబడుతున్న క్రమంలో ప్రతియేటా పెండింగ్ దరఖాస్తుల సంఖ్య తగ్గుతూ వస్తుంది" అన్నారు.

కేంద్రంలో మూడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత మొదటిసారిగా నిర్వహించిన ఈ సమావేశంలో ప్రధాన సమాచార కమిషనర్ కేంద్ర సమాచార కమిషన్ పనితీరును, పురోగతిని డాక్టర్ జితేంద్ర సింగ్‌కు వివరించారు. డాక్టర్ సింగ్ కూడా మూడవసారి ఈ మంత్రిత్వ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సభాధ్యక్షులుగా వ్యవహరించిన, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ ఎమ్.వో.ఎస్. సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పి.ఎమ్.వో., ఎమ్.వో.ఎస్. అణుశక్తి విభాగం, అంతరిక్ష విభాగం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్స్ శాఖామంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, "పెండింగ్ లో ఉన్న ఆర్.టి.ఐ. దరఖాస్తుల సంఖ్య 2019-20 కాలంలో 35718కి, 2021-22 కాలంలో 29213కి అలాగే 2023-24 కాలానికి 23087కు, 2024-25 కాలంలో 22666కు గణనీయంగా తగ్గడం విశేషం." అన్నారు.

పెండింగ్ దరఖాస్తుల సంఖ్యను తగ్గించుట అలాగే పౌరులకు సమాచారం అందించడాన్ని సులభతరం చేయుట విషయంలో సమాచార కమిషన్ కృషిని మంత్రి ప్రశంసించారు. మరింత త్వరగా సమాచారం అందించడం అలాగే దరఖాస్తులను వేగంగా పరిష్కరించడానికి కమిషన్‌కు డాక్టర్ సింగ్ మార్గదర్శనం చేశారు. ఈ ఘనత సాధించడంలో సమాచార కమిషన్, దాని నాయకత్వం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో కమిషన్‌కు మరియు పౌర కేంద్రీకృత పాలనకు తమ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్, తమ ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ద్వారా సుపరిపాలనను తీసుకురావడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజన్ అని తెలిపారు.

కోవిడ్ మహమ్మారి సమయంలో దేశమంతటా సి.ఐ.సి చేసిన కృషిని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రధానంగా ప్రస్తావించారు. జమ్మూ ఉ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో సమాచార కమిషన్ శాఖను ప్రారంభించడం ద్వారా కాశ్మీర్ ప్రజలకు అది ఎంతో సౌకర్యంగా మారిందని మంత్రి పేర్కొన్నారు.

కమిషన్‌కు మద్దతు అందించే విషయంలో మంత్రి కృషికి ప్రధాన సమాచార కమిషనర్ శ్రీ హీరాలాల్ సమారియా కృతజ్ఞతలు తెలిపారు. 2014 వరకు అద్దె భవనంలో కొనసాగిన సి.ఐ.సి కార్యకలాపాలు ఆ సంవత్సరం ఏర్పడిన కొత్త ప్రభుత్వ హయాంలో స్వతంత్ర ఆఫీస్ కాంప్లెక్స్ నుండి పనిచేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. కమిషన్ యొక్క స్థిరమైన పురోగతిని గురించి మంత్రికి వివరించిన ఆయన, సి.ఐ.సి.కి వస్తున్న దరఖాస్తులలో ప్రతియేటా సుమారు 17000 దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు.

నోడల్ అధికారులు, సెంట్రల్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్ (సి.పి.ఐ.వో) మరియు మొదటి అప్పిలేట్ అధికారులకు సమాచార కమిషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సి.ఐ.సి. పేర్కొన్నది. విజ్ఞప్తులకు సమాధానాన్ని రూపొందించడం, నిబంధనలు మరియు చట్టాలకు అనుగుణంగా సమాచారాన్ని అందించే విషయంలో సమాచార అధికారుల భాగస్వామ్యాన్ని, వారి సామర్థ్యాన్ని పెంపొందించిన కారణంగా ఈ కార్యక్రమానికి భారీ స్పందన లభించినట్లు వివరించారు.

గంజాయి నిర్మూలనకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ - హోం మంత్రి అనిత వెల్లడి

అమరావతి, జులై 4 :ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గంజాయి నియంత్రణకు ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇదివరకు సెబ్ (స్పెషల్ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో)కు అనేక బాధ్యతలు అప్పగించడం వల్ల గంజాయిపై ప్రత్యేక దృష్టిని సారించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులో రాష్ట్ర స్థాయిలో ఐజీ స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో ఎస్పీని నియమించి వారికి ప్రత్యేక సిబ్బందిని అందజేసి పదిరోజుల్లో కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు.

ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఉన్న టోల్ ఫ్రీలు కాకుండా రాష్ట్రస్థాయిలో ఒకే టోల్ ఫ్రీ నంబర్‌ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. గంజాయి విక్రయిస్తున్న వారినే కాకుండా సరఫరా చేస్తున్న వారిపై , సాగు చేస్తున్న వారిపై దృష్టిని సారిస్తామని ఆమె అన్నారు. గంజాయి నిర్మూలనకు పందరోజుల పాక్షిక ప్రణాళిక, రెండు సంవత్సరాల్లో పూర్తిగా నిర్మూలనకు లాంగ్ టర్మ్ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గంజాయి నిర్మూలన సామాజక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ నిర్మూలన కంటే నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

పొలం తగాదాలో ఇరువర్గాల ఘర్షణ.. 17మందికి గాయాలు

అమరావతి, జులై 4 : పొలం తగాదాలో ఇరువర్గాలు ఘర్షణ పడడంతో 17మందికి గాయాలైన ఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని నందవరం మండలం జోహరాపురం గ్రామంలో పొలం తగాదాలో ఇరువర్గాల ఘర్షణ జరగడంతో 17మందికి గాయాలయ్యాయి. అందులో నలుగురి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు.

47 సంవత్సరాల

ఆహ్వానం

కిన్నెర ఆర్ట్ థియేటర్స్
హైదరాబాద్

శ్రీ కొక్కుల శివకృష్ణ
రచించిన
సముద్ర నానీలు
గ్రంథావిష్కరణ

ఆదివారం 07-07-2024
ఉదయం 10 గంటలకు
రవీంద్రభారతి సమావేశ మందిరం,
మొదటి అంతస్తు, హైదరాబాదు

ముఖ్యఅతిథి - ఆవిష్కర్త
డా॥ ఎన్. గోపి
పూర్వ వైస్ ఛాన్సలర్, తెలుగు విశ్వవిద్యాలయం
కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత

సభాధ్యక్షులు
ఆచార్య సూర్యా ధనంజయ
పూర్వ అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథులు :
డా॥ పాశెర్డ్డి రంగయ్య
ప్రముఖ కవి, వ్యాఖ్యాత
శ్రీ కుడికాల వంశీధర్
ప్రముఖ కవి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

గౌరవ అతిథులు
శ్రీ సుంకరి కృష్ణ ప్రసాద్, ప్రముఖ కవి
శ్రీ చిత్తలూరి సత్యనారాయణ, ప్రముఖ కవి

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ర)
అధ్యక్షులు

మద్దాళి రఘురామ్
కార్యదర్శి

ఇది బిజెపి, సంఘ్ పరివార్ పిరికిపంద చర్య

– గుజరాత్ కాంగ్రెస్ ఆఫీసుపై దాడిని ఖండించిన రాహుల్

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: గుజరాత్ కాంగ్రెస్ కార్యాలయంపై జరిగిన దాడిని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం తీవ్రంగా ఖండించారు. బిజెపి, సంఘ్ పరివార్ పిరికిపందలా హింసకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని రాజీవ్ గాంధీ భవన్‌పై సోమవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. గుజరాత్‌కాంగ్రెస్ ఆఫీసుపై జరిగిన దాడిని పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణిస్తూ బిజెపి, సంఘ్ పరివార్‌పై తాను తాను గతంలో వ్యక్తం చేసిన అభిప్రాయానికి తాజా చర్య మరింత బలం చేకూర్చిందని ఆయన అన్నారు.హింసను, ద్వేషాన్ని వ్యాప్తి చేసే బిజెపి మనుషులకు హిందూత్వం మౌలిక సిద్ధాంతాలు అర్థం కావని రాహుల్ వ్యాఖ్యానించారు. వారి అబద్ధాలను స్పష్టంగా చూడగల గుజరాత్ ప్రజలు బిజెపి ప్రభుత్వానికి నిర్లక్ష్యాత్మక గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు. గుజరాత్‌లో ఇండియా కూటమి గెలిచి తీరుతుందని తాను మరోసారి చెబుతున్నానని ఎక్స్ వేదికగా రాహుల్ ప్రకటించారు. ఇలా ఉండగా..పార్లమెంట్‌లో హిందువుల గురించి రాహుల్ గాంధబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అహ్మదాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి, బజరంగ్ దళ్, విహెచ్‌పితో సంబంధం ఉన్న వ్యక్తులు రాళ్లు రువ్వారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి హేమంగ్ రావల్ ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని రాజీవ్ గాంధీ భవన్ వెలుపల బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. రాహుల్ గాంధీ హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బిజెపి కార్యకర్తలు రాజీవ్ గాంధీ భవన్ వెలుపల నిరసనకు దిగారు. రాళ్ల దాడి ఘటనలో ముగ్గురు పోలీసులతో సహా ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారు. రాజీవ్ గాంధీ భవన్ ప్రహరీ గోడ దూకి చొరబడిన బరంగ్ దళ్ సభ్యులు రాహుల్ గాంధీ పోస్టర్లకు నల్ల రంగు పూశారు. కాగా..గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు ఈ సంఘటన దారితీసింది.

పెద్దల సభను ప్రతిపక్షాలు అవమానిస్తున్నాయి

– చర్చలో పాల్గొనే దమ్ములేక విపక్షం పారిపోయింది

–అసలు సినిమా ముందుంది: ప్రధాని నరేంద్ర మోడీ

న్యూ ఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించారని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. 60 ఏళ్ల తరువాత పార్టీ వరసగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రజల నిర్ణయాన్ని తక్కువ చేసి చూపించే ప్రయత్నం విపక్షాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బిజెపి విజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతుందని దుయ్యబట్టారు. ప్రధాని అబద్ధాలు చెబుతున్నారని, విపక్షాలు నినాదాలు చేసిన అనంతరం వారు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. ప్రతిపక్ష నేతను మాట్లాడనివ్వకపోవడాన్ని నిరసిస్తూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై మోడీ కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. పెద్దల సభను ప్రతిపక్షాలు అవమానిస్తున్నాయని, చర్చలో పాల్గొనే దమ్ములేక విపక్షం పారిపోయిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ప్రతిపక్షాలను ప్రజలు ఓడించిన తీరు మారడంలేదని మండిపడ్డారు. తమపై జరిగిన విష ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టారని, గతంలో రివోట్ ప్రభుత్వాన్ని నడిపారని, మా పరిపాలన పదేళ్లు ముగిశాయని, మరో 20 ఏళ్లు మిగిలి ఉందని మోడీ పేర్కొన్నారు. రాజ్యంగం మనందరికీ మార్గదర్శకం కావాలని, రాజ్యాంగం అంటే మాకు చాలా పవిత్రమైందన్నారు. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని, పదేళ్లలో జరిగింది కొంతేనని, అసలు సిన్మా ముందుందని వచ్చే ఐదేళ్లు పేదరిక నిర్మూళనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

కోడెక్స్ ఎలిమెంటేరియస్ కమిషన్ కార్యనిర్వాహకవర్గం 86వ సదస్సులో పాల్గొన్న భారత్

న్యూఢిల్లీ, జులై 4 :భౌగోళిక స్థితిగతుల(ఆసియాలో) ఆధారంగా కోడెక్స్ ఎలిమెంటేరియస్ కమిషన్(అంఅ)కు సభ్యురాలిగా ఎన్నికైన భారత్, సంస్థ 86 వ కార్యనిర్వాహక సదస్సులో(అఅఇచీఇఅ) చురుగ్గా పాల్గొంటోంది. ఆహార, వ్యవసాయ సంస్థ ? (ఎఫ్.ఏ.ఓ.) కేంద్ర కార్యాలయమున్న రోమ్ నగరంలో ఈ ఏడాది జులై ఒకటవ తేదీ నుండి ఐదో తేదీ వరుకూ జరిగే ఈ సమావేశాల్లో మన దేశం తరఫున ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికార సంస్థ – ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ సీ.ఈ.ఓ శ్రీ జీ కమలా వర్ధన రావు మన దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ? చిఉూ, ఎఫ్.ఏ.ఓ. లు నెలకొల్పిన కోడెక్స్ ఎలిమెంటేరియన్ కమిషన్, వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ, ఆహార వర్తక రంగంలో న్యాయబద్ధమైన లావాదేవీలను ప్రోత్సహిస్తుంది. కోడెక్స్ ఎలిమెంటేరియన్ కమిషన్ కార్యనిర్వాహక బృందం, కొత్త పనుల గురించిన ప్రతిపాదనల పరిశీలన, ప్రమాణాల మెరుగుదల వేగాన్ని సమీక్షించే కీలక భూమికను పోషిస్తోంది.

సదస్సుల నేపథ్యంలో చిన్న ఏలకులు, పసుపు, వనీలా వంటి వివిధ మసాలా దినుసుల విషయంలో ప్రమాణాల మెరుగుదలకు భారత్ పట్టుపట్టింది. ఆయా దినుసుల ఉత్పత్తి ఎగుమతుల్లో అగ్రగామి అయిన భారత్ కు ఈ అంశం సానుకూలంగా పరిణమించి, అంతర్జాతీయ వ్యాపారం సులభతరం అవుతుంది. కొన్ని ప్రత్యేకమైన వంట నూనెల విషయంలో సైతం ప్రమాణాల మెరుగుదల ప్రతిపాదనలకు భారత్ మద్దతు తెలిపింది. 'షిగా టాక్సిన్' లుగా పిలువబడే విషపదార్థాలను వెలువరించే ఈ – (ఎస్చేరియా) కోలీ కట్టడి కోసం నిబంధనల రూపకల్పన, ఆహార ఉత్పత్తి, ప్రాసెసింగ్ లలో సురక్షితమైన నీటి వినియోగ/ పునర్వినియోగాల అంశాలకు కూడా భారత్ మద్దతు తెలిపింది.

ఆహార ప్యాకేజింగ్ లో పునర్వినియోగించబడే పదార్థాల భద్రతా ప్రమాణాలను నిర్ధారించేందుకు కోడెక్స్ నియమావళిని రూపొందించాలని కూడా భారత్ పట్టుపడుతోంది. వాతావరణ మార్పులు, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత పద్ధతులు వంటి ప్రపంచస్థాయి సవాళ్లను ఎదుర్కోవడంలో నియమావళి కీలకం కానుంది. వినియోగదారులు వాడి వదిలేసిన పెట్ వస్తువులను ఆహార పదార్థాల ప్యాకేజింగ్ లో సురక్షితంగా రీసైక్లింగ్ చేసే పద్ధతిని, ఇందు కోసం ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ రూపొందించిన నియమావళిని భారత్ సదస్సులో పంచుకుంది. ఈ నిబంధనలు/ నియమావళి అఅఇచీఇఅ సభ్యుల ఆదరణను, ప్రశంసలను దక్కించుకున్నాయి. అంతర్జాతీయ ఆహార వాణిజ్య రంగంలో సురక్షితమైన పద్ధతుల ఏర్పాటు, న్యాయబద్ధమైన లావాదేవీలను నెలకొల్పాలన్న లక్ష్యాలు కల భారత్ ఉన్నతస్థాయి అఅఇచీఇఅ కార్యనిర్వాహక వర్గంలో సభ్యురాలిగా పాల్గొనడం, అంతర్జాతీయ ఆహార భద్రతా రంగంలో మన దేశ కీలక పాత్రను సూచిస్తుంది.

కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు



న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే నివాసంలో కెకె కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కెకెకు ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి కెకె రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ఎంఎఎల్ లలో దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, తదితరలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.

'అమ్మ పేరిట ఒక మొక్క' (వన్ పేడ్ మా కే నామ్) ప్రచారంలో భాగంగా మొక్క నాటిన కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

న్యూఢిల్లీ, జులై 4 :'అమ్మ పేరిట ఒక మొక్క' నాటమంటూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పేడ్ మా కే నామ్" ప్రత్యేక ప్రచారంలో భాగంగా, కేంద్ర ఉక్కు ఉ భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ ఒక మొక్క నాటారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా చెట్లు పెంచేలా ప్రోత్సహించేందుకు "అమ్మ పేరుతో ఒక మొక్క" పేరిట ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, మన పరిసరాలను పచ్చగా మార్చడానికి ఈ చిన్న చర్య సాయపడుతుందని అన్నారు.దేశంలోని ప్రతి ఒక్కరు ఈ ప్రచారానికి సహకరించాలని, మొక్కలు నాటే దృశ్యాలను సోషల్ మీడియాలో పంచుకుని ఈ ప్రచారాన్ని పెద్ద ఉద్యమంగా మార్చాలని మంత్రి కోరారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కేంద్ర ఉక్కు ఉ భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖకు శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ ధన్యవాదాలు తెలిపారు.

తొలి బొగ్గు వాయుమార్పిడి ప్రాజెక్టుకు మొదటి ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించిన బిసిజిసిఎల్

న్యూఢిల్లీ, జులై 4 : భారత్ కోల్ గ్యాసిఫికేషన్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (బిసిజిసిఎల్) నోయిడాలోని తమ తొలి బొగ్గు వాయుమార్పిడి ప్రాజెక్టుపై మొదటి ప్రీ –బిడ్ సమావేశాన్ని జూలై 1న నిర్వహించింది. మొత్తం 8 మంది పోటీదారుల ప్రతినిధులు ఈ సమాశంలో పాల్గొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర చర్చలు, వివరణలు, సంయుక్త నిర్వహణ అవకాశాలు, అవసరమైన సమాచారం పంచుకోవడం వంటివాటికి ఈ సమావేశం ఒక వేదికగా ఉపయోగపడింది.

బొగ్గు మంత్రిత్వ శాఖ వ్యూహాత్మక మార్గనిర్దేశం మేరకు మూడు లంప్‌సమ్ టర్న్‌కీ (ఎల్ఎస్‌టికె) ప్యాకేజీలలో ఎల్ఎస్‌టికె–2కు మే 30న, ఎల్ఎస్‌టికె–3, 4లకు జూన్ 14న 'బిసిజిసిఎల్' టెండర్లు ఆహ్వానించింది. ప్రాజెక్ట్ పురోగమనానికి అవసరమైన సమగ్ర సాధ్యాసాధ్యాల నివేదిక (డిఎఫ్ఆర్)ను ఖరారు చేయడం ఈ టెండర్ల లక్ష్యం.

కాగా, 'సిఐఎల్–బిహెచ్ఇఎల్' మధ్య సంయుక్త సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో 'సిఐఎల్'కు 51 శాతం వాటా ఉంటుంది. ఈ మేరకు బొగ్గు నుంచి రసాయనాల వెలికితీత కార్యకలాపాల నిమిత్తం 'సిఐఎల్' అనుబంధ సంస్థగా 'బిసిజిసిఎల్' ఏర్పాటు చేయబడింది.

దేశంలో తన తొలి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రాజెక్ట్ ద్వారా 'బిసిజిసిఎల్' గణనీయ ప్రగతి సాధించింది. ఒడిషాలోని మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసిఎల్) పరిధిలోగల లఖన్‌పూర్ ప్రాంతంలో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టు ఇటీవలి టెండర్ల ప్రక్రియతో కీలక మైలురాయిని చేరినట్లయింది.

నిర్మాణ్ పోర్టల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి.

న్యూఢిల్లీ, జులై 4 :నిర్మాణ్ పోర్టల్ ను కేంద్రమంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి ప్రారంభించారు. నోబుల్ ఇన్నియేటివ్ ఫర్ రివార్డింగ్ మెయిన్స్ ఆస్పిరెంట్స్ ఆఫ్ నేషనల్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ కు సంక్షిప్త నామమే నిర్మాణ్. సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో మెయిన్స్ రాసే అభ్యర్థులకు ఆర్థిక సాయం అందించే ఉన్నతమైన కార్యక్రమమే నిర్మాణ్. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతైన మిషన్ కర్మయోగికి అనుగుణంగా కోల్ ఇండియా లిమిటెడ్ రూపొందించిన వినూత్నమైన సిఎస్ ఆర్ పథకమే నిర్మాణ్. 2024లో సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ రౌండ్ లో విజయం సాధించినవారికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ కార్యదర్శి శ్రీ అమృత్ లాల్ మీనా, ఇతర ఉన్నతాధికారులు, బొగ్గు కంపెనీల సీఎండీలు పాల్గొన్నారు.

ఈ పథకాన్ని సిఐఎల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న 39 జిల్లాల్లోని శాశ్వత నివాస అభ్యర్థులకే అమలు చేస్తారు. ప్రిలిమనరీ పరీక్షల్లో అర్హత సంపాదించినవారికి, అందులోనూ వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ. 8 లక్షలకు మించకుండా వున్నవారికే ఈ పథకం వర్తిస్తుంది. అంతే కాదు అభ్యర్థులు షెడ్యూల్డ్ కులాలు, తెగలు, మహిళలు లేదా హిజ్రాలు అయివుంటేనే ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది.

దరఖాస్తుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా వుండడంకోసం ఇందుకోసమే పని చేసే పోర్టల్ ను ప్రారంభించారు. తద్వారా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కంటున్న డిజిటల్ ఇండియా కల సాకారమవుతుంది.

కేంద్ర బొగ్గుగనుల శాఖకు చెందని కోల్ ఇండియా లిమిటెడ్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. ఇది మహారత్న కంపెనీగా గుర్తింపు పొందింది. దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా నిలవడమే కాకుండా సామాజికంగా భాధ్యతగల కార్పొరేట్ కంపెనీగా కూడా సేవలందిస్తోంది. బొగ్గు గనుల కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లో విద్యారంగంలో తనదైన సేవలందిస్తోంది.

వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికిగా కోల్ ఇండియా లిమిటె? (సిఐఎల్) , దాని అనుబంధ సంస్థలు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అండగా నిలుస్తున్నాయి. బొగ్గు గనుల కార్యకలాపాలు జరిగే ప్రాంతాల్లోని విద్యార్తులు జాతీయంగా పేరున్న విద్యాసంస్థల్లో చదువుకునేలా సాయం అందిస్తున్నాయి.

కేప్టివ్ /వాణిజ్య తరహా బొగ్గు గనులలో ఉత్పత్తి స్థితిని సమీక్షించిన బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జులై 4 :"ఈ నరికే ఉత్పాదన లో నిమగ్నం అయినటువంటి మరియు ఉత్పాదన కు సన్నద్ధం గా ఉన్నటువంటి", 'ఇంకా అసలు ఏమాత్రం కార్యకలాపాలు జరుగకుండా ఉన్నటువంటి' కేప్టివ్ మరియు వాణిజ్య తరహా బొగ్గు గనుల స్థితి ని సమీక్షించడం కోసం న్యూ ఢిల్లీ లో 2024 జులై ఒకటో తేదీ న నిర్వహించిన ఒక కీలక సమావేశాని కి బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మరియు నామినేటెడ్ ఆథారిటి శ్రీ ఎమ్. నాగరాజు అధ్యక్షత ను వహించారు. దేశీయం గా బొగ్గు ఉత్పాదన వృద్ధి చెందింప చేయాలన్న ప్రభుత్వ నిబద్ధత పై ప్రముఖం గా దృష్టి ని సారిస్తూ, ఈ సమగ్ర సమీక్ష ను చేపట్టడమైంది. ఈ సమావేశం లో, బొగ్గు ఉత్పాదన ను పెంచడం కోసం కేటాయింపున కు పాత్రమైన వర్గాల ప్రయాసల ను శ్రీ నాగరాజు అభినందించడం తో పాటుగా, వాటి కి 2024–25 ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించుకొన్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల ను సాధించడానికి కృషి చేయవలసిందని సలహా ఇచ్చారు. దాదాపు గా కార్యకలాపాల ను ప్రారంభించే దశ కు చేరుకొన్న బొగ్గు బ్లాకుల లో త్వరలో ఆ పనుల ను మొదలు పెట్టడాని కి అవసరమైన చర్యల ను తీసుకోవాలని గనుల కేటాయింపు జరిగిన వర్గాల కు అదనపు కార్యదర్శి సూచించారు.

2024 జూన్ 30 వ తేదీ నాటికి 54 కేప్టివ్/వాణిజ్య సరళి బొగ్గు గనులు ఉత్పాదన స్థితి లో ఉండగా, వాటిలో 32 గనుల ను విద్యుత్తు రంగాని కి, 12 గనులు అనియంత్రిత రంగాని కి మరియు 10 గనుల ను బొగ్గు విక్రయం కోసం కేటాయించడమైంది. 2025 ఆర్థిక సంవత్సరం లో 11 గనుల లో బొగ్గు ఉత్పాదన ఆరంభం కావచ్చన్న ఆశ ఉంది. ఈ గనుల నుండి వర్తమానం లో బొగ్గు ఉత్పత్తి 39.53 ఎమ్ టి స్థాయి లో ఉంది. ఇది క్రిందటి ఏడాది తో పోల్చినప్పుడు 35 శాతం మేరకు చెప్పుకోదగ్గ వృద్ధి ని నమోదు చేసింది.

కార్యకలాపాల కు నోచుకోని 65 బొగ్గు బ్లాకులు ఇప్పుడు నియంత్రణ వరమైన ఆవోదాల ను పొందేటటువంటి వేరు వేరు దశల లో ఉన్నాయి. ఈ బ్లాకుల ను తొమ్మిది రాష్ట్రాలు.. అరుణాచల్ ప్రదేశ్, అసమ్, ఛత్తీస్ గఢ్, గుజరాత్, ఝార్ ఖండ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా మరియు పశ్చిమ బంగాల్ లలో వితరణ చేయడమైంది.

దేశం యొక్క శక్తి రంగ అవసరాల ను తీర్చడం కోసం బొగ్గు ఉత్పత్తి ని పర్యవేక్షించడం మరియు అభిలషణీయ స్థాయి కి చేర్చడం కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్నటువంటి సక్రియ దృష్టికోణాన్ని ఈ ఉన్నత స్థాయి సమావేశం స్పష్టం చేస్తున్నది. ప్రస్తుతం క్రియాశీలం గా ఉన్నటువంటి గనుల తో పాటు కార్యకలాపాలు సాగని గనుల యొక్క సమీక్ష అనేది వనరుల అధికతమ స్థాయి లో వినియోగించుకోవడం పట్ల, బొగ్గు ను త్రవ్వితీయడం లో ఏవైనా ఇబ్బందులు ఎదురయితే వాటిని పరిష్కరించడం పట్ల వ్యూహాత్మకమైన శ్రద్ధ ను తీసుకోవాలని సూచిస్తున్నది.

జాతీయ మెడికల్ కమిషన్ అధ్యక్షుడిగా డా॥ బి.ఎన్ గంగాధర్ నియామకం

న్యూఢిల్లీ, జులై 4 :జాతీయ మెడికల్ కమిషన్, స్వయం ప్రతిపత్తి బోర్డుల పోస్టులకు కేబినెట్ అపాయింట్మెంట్ కమిటీ (ఏసీసీ) పలువురిని నియమించింది. నియమితులైన వ్యక్తులు, నాలుగేళ్ల కాలానికి లేదా 70 ఏళ్ల వయసు వచ్చే వరకు (ఏది ముందుగా వస్తే అది) పోస్టులో కొనసాగుతారు.డా. బి.ఎన్. గంగాధర్, మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు అధ్యక్షుడు, జాతీయ మెడికల్ కమిషన్ అధ్యక్షునిగా నియామకం (ఎన్ఎంసీ చట్టం, 2019 సెక్షన్ 4 ప్రకారం).

డా. సంజయ్ బిహారీ శ్రీ చిత్ర తిరునాళ్ ఇనిస్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ, తిరువనంతపురం సంచాలకులు, మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు అధ్యక్షుడిగా నియామకం (ఎన్ఎంసి చట్టం, 2019 లోని సెక్షన్ 17 (2) ప్రకారం)

డా. అనిల్ డిక్రూజ్, అపోలో ఆసుపత్రి ముంబై, సంచాలకులు (ఆంకాలజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు పూర్తికాల సభ్యుడిగా నియామకం (ఎన్ఎంసి చట్టం, 2019 లోని సెక్షన్ 17 (2) ప్రకారం)కేబినెట్ నియామక కమిటీ ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్ లో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ డా. రాజేంద్ర అచ్యుత్ బద్వేను అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డులో తాత్కాలిక సభ్యుడిగా రేండేళ్ల కాలానికి లేదా 70 ఏళ్లు వచ్చే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

నెదర్లాండ్స్ ప్రధాని పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఆయనకు ప్రధాని మోదీ అభినందనలు

న్యూఢిల్లీ, జులై 4 : నెదర్లాండ్స్ ప్రధాని డిక్ షూఫ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనం, జల నిర్వహణ, వ్యవసాయం తదితర రంగాల్లో భారత్–నెదర్లాండ్స్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే దిశగా సంయుక్త కృషికి భారత్ సిద్ధంగా ఉందని శ్రీ మోదీ తెలిపారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా పంపిన సందేశంలో:

'నెదర్లాండ్స్ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డిక్ షూఫ్ గారికి అభినందనలు. ఈ నేపథ్యంలో పునరుత్పాదక ఇంధనం, జల నిర్వహణ, వ్యవసాయం, రవాణాసహా నవ్య–వర్ధమాన సాంకేతిక రంగాల్లో భారత్–నెదర్లాండ్స్ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసేదిశగా మీతో సంయుక్త కృషికి మేం సిద్ధంగా ఉన్నాం. ఏఓతినిఖతీవబ'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

అల్లూరిని ఆదర్శంగా తీసుకోవాలి- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అమరావతి, జులై 4 : స్వాతంత్రోద్యమానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఊపిరూదారని, అలాంటి మహోన్నత వ్యక్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. 127వ అల్లూరి జయంతిని నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట అల్లూరి సీతారామరాజు పార్కులో ఏర్పాటు చేసిన మన్యం వీరుడు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ? బ్రిటీష్ పాలకులు దేశాన్ని దోపిడీకి గురిచేస్తున్న సమయంలో మన్యం ప్రజలతో కలసి పోరాటం చేశార న్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి అని చెప్పారు. అందరినీ ఏకతాటిపైకి తెచ్చి బ్రిటీష్ పాలకులను గడగడలాడించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై.శ్రీనివాసరావు, స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ ఎన్.వి.ఎన్ సుబ్బలక్ష్మి, పరిపాలన అధికారి బి.రాజేశ్వరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీరామ్మూర్తిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టిప్పర్ ఢీకొని- ఒకరు మృతి

మెదక్, జులై 4 : టిప్పర్ అతివేగంగా వెళ్తూ రోడ్డుపైన ట్రాన్స్ ఫార్మర్ వద్ద నిలుచున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో మృతిచెందిన సంఘటన గుమ్మడిదల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన పాటక్ సంజీవ రెడ్డి పొలం వద్దకు వెళ్లి వస్తుండగా ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫ్యూజ్ లను పరిశీలిస్తున్న సమయంలో గుమ్మడిదల నుండి టోల్లేట్ వైపు మట్టి లోడుతో వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి పాటక్ సంజీవ రెడ్డిని ఢీ కొట్టడంతో అతనికి బలమైన గాయాలు కాగా? చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా? మృతిచెందినట్లు ఆస్పత్రి వారు తెలిపారు. దీంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సీపీఐ పార్టీలో దివంగత నేత అప్పటి ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో కలిసి పనిచేసిన వ్యక్తి పాటక్ సంజీవ రెడ్డి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది.



ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
భాషా సాంస్కృతిక శాఖ
సహకారంతో
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
ప్రముఖ సాహితీవేత్త
డా॥ పోలేటి పార్వతీశం రచించిన
కొన్ని ఊసులు ఇంకొన్ని ఊహలు
కవితా సంపుటి
ఆవిష్కరణ–అంకితోత్సవం
06-07-2024 శనివారం, సా॥ 6 గం॥లకు
రవీంద్రభారతి సమావేశ మందిరం
(మొదటి అంతస్తు), హైదరాబాద్.

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఏ.ఎస్. (ర)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు
అధ్యక్షులు : శ్రీ మండలి బుద్ధప్రసాద్
శాసన సభ సభ్య

రాష్ట్ర వ్యాప్తంగా జైళ్లలో ఉన్న 213 మంది ఖైదీల ముందస్తుగా విడుదల

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర వ్యాప్తంగా జైళ్లలో ఉన్న 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేసింది. ఈ రోజున తెలంగాణ జైళ్లలో విడుదలైన ఖైదీలకు చర్లపల్లి సెంట్రల్ జైలు ప్రాంగణంలో కౌన్సెలింగ్ కార్యక్రమం, జాబ్ మేళా నిర్వహించారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్, తెలంగాణ, హైదరాబాద్, వై. రాజేష్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (అడ్మిన్), తెలంగాణ, హైదరాబాద్, ఎన్. మురళీ బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ (వెల్ఫేర్), తెలంగాణ, హైదరాబాద్, డాక్టర్ డి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్, ఎం. సంపత్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, వరంగల్ రేంజ్, హైదరాబాద్, సంతోష్ కుమార్ రాయ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, చర్లపల్లి, ఎన్. శివ కుమార్ గౌడ్, జైళ్ల సూపరింటెండెంట్, సెంట్రల్ జైలు, హైదరాబాద్, టి.కళాసాగర్, జైళ్ల సూపరింటెండెంట్, ఖైదీల వ్యవసాయ కాలనీ, వరంగల్, ఇతర జైలు సిబ్బంది, విడుదలైన ఖైదీల కుటుంబ సభ్యులు. ఖైదీలకు కౌన్సెలింగ్ చేశారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ ప్రసంగించారు. మై నేషన్ ఫిల్లింగ్ స్టేషన్‌లలో విడుదలైన 67 మంది పురుష ఖైదీలు, ముగ్గురు మహిళా ఖైదీలకు జాబ్ ఆఫర్ లెటర్‌లను పంపిణీ చేసింది. విడుదలైన మహిళా ఖైదీలకు ఖర్చుకు తగిన ఉషా కుట్టు మిషన్లను పంపిణీ చేసింది.

పెద్దపులి, చిరుత సంచారం..

అమరావతి, జులై 4 :నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల పరిధిలోని కదిరినాయుడు పల్లి పడమరగా పెద్ద బావి ప్రాంతంలో పెద్దపులి, చిరుత పులి రెండు సంచరిస్తున్నాయని మర్రిపాడు డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్ర వర్మ విలేకరులకు తెలిపారు. జిల్లా ఫారెస్ట్ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఇటీవల కదిరి నాయుడుపల్లి జాతీయ రహదారి కారుపై జరిగిన పులి దాడిఘటన తెలిసిందే. ఫారెస్ట్ అధికారులు అడవిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి బేస్ క్యాంప్, స్టేకింగ్ ఫోర్స్ సిబ్బంది ని అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. అడవికి సమీపంలోని గ్రా మాల ప్రజలనుఅడవుల్లోకి రాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఇక సీసీ కెమెరాల వైపు ఉన్నత అధికారులు మినహా ఎవరు వెళ్లకుండా వన్యప్రాణుల సంచారానికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు.ఇటీవల రెండు రోజుల కిందట కావలి ఫారెస్ట్ సబ్ డీఎఫ్ఓ రాజశేఖర్ సీసీ కెమెరా ఫుటేజ్ లను పరిశీలించి పెద్దపులి, చిరుత పులి అడవిలో సంచరిస్తున్నాయని ఫారెస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి శేఖర్ నేతృత్వంలో అడవి సమీప ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాఖపరమైన చర్యలు తీసుకుంటున్నామని డీఆర్ఓ రవీంద్ర వర్మ వెల్లడించారు అడవిలోకి జీవా లతో కాపర్లు, ప్రజలు ఫారెస్ట్ అధి కారుల అనుమతి లేకుండా వెళ్లరాదని అలా నిబంధనలు దిక్కరిం చి చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.

డిబ్రూగర్‌లో వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, జులై 4 :ఓడరేవులు, షిప్పింగ్ & జలరవాణా మంత్రిత్వశాఖ కేంద్రమంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ గ్రేటర్ డిబ్రూగర్ ప్రాంతంలో వరదల పరిస్థితిని పరిశీలించి, వరద బాధితుల ప్రయోజనం కోసం ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను సమీక్షించారు. గ్రాహమ్ బజార్, ఏ.టీ. రోడ్, హెచ్.ఎన్. రోడ్, ఆర్.కె.బి. పథ్, మాన్‌కొట్టా రోడ్, థానా చరియాలీ, ఝూలుక్‌పారా సహా డిబ్రూగర్ నగరంలో ఆకస్మిక వరదలు సంభవించిన ప్రాంతాలను శ్రీ సోనోవాల్ సందర్శించారు. టెంగాఖాట్, హాతిబంధ కట్ట (తీర) ప్రాంతాలను సందర్శించిన ఆయన అక్కడి పరిస్థితిని సమీక్షించారు.

ఈరోజు టెంగాఖాట్ వద్ద ఏర్పాటు చేసిన వరద బాధితుల సహాయక శిబిరాన్ని కేంద్ర మంత్రి సందర్శించారు. వరద బాధితుల పరిస్థితిని పరిశీలించిన ఆయన వారితో మాట్లాడి జరిగిన ఆస్తి నష్టం గురించి తెలుసుకున్నారు. సహాయక శిబిరాల్లో పరిశుభ్రత నిర్వహణ, అంటువ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాల్సిన చర్యలను గురించి జిల్లా కమిషనర్‌కు పలు సూచనలు చేసి శిబిరంలో బాధితులకు వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.

వరద బాధితుల సహాయానికి అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని కేంద్ర మంత్రి అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్.డి.ఆర్.ఎఫ్), రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్.డి.ఆర్.ఎఫ్.), భారత సైన్యం, భారత వైమానిక దళం డిబ్రూగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సహాయ మరియు రక్షణ చర్యలను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నారు.

ఈ పరిస్థితిని గురించి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, "డిబ్రూగర్, టిన్సుకియాతో పాటు అసోంలోని అనేక ప్రాంతాల్లో వరద పరిస్థితి చాలా తీవ్రంగా ఉండడం చాలా ఆందోళన కలిగిస్తోంది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కూడా ఈ పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు మరియు ఇక్కడి పరిస్థితిని గురించి ఎప్పటికప్పుడు వాకబు చేస్తున్నారు. ఈ ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి, వరద బాధిత ప్రజలను ఆదుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయి. ఈ వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కట్టల మరమ్మతులు, నిర్మాణాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని కూడా నేను అధికారులను ఆదేశించాను." అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ వెంట డిబ్రూగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంత ఫుకాన్, అస్సాం రాష్ట్ర మంత్రి, టిన్సుకియా అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే టెరాస్ గోవాలా, అస్సాం టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎ.టి.డి.సి.) చైర్మన్ రీతూపర్ణ బారుహా, జిల్లా కమిషనర్ బిక్రమ్ కైరీ, డిబ్రూగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సైకత్ పాత్రా, డి.ఎమ్.సి డిప్యూటీ మేయర్ & బి.జె.పి డిబ్రూగర్ జిల్లా అధ్యక్షులు ఉజ్వల్ కశ్యప్ తదితరులు ఉన్నారు.

రక్షణ, వాయు, నావిక దళాలు, సివిల్ సర్వీసెస్ ఉన్నతాధికారులతో మాట్లాడిన ఐఐపీఏ చైర్మన్ డా. జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 4 :ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) ప్రాంగణంలో జరుగుతున్న అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఏపీపీఏ) స్వర్ణోత్సవాల వేడుకల్లో రక్షణ, వాయు, నావిక దళాలు, సివిల్ సర్వీసెస్ ఉన్నతాధికారులతో ఐఐపీఏ చైర్మన్ డాక్టర్ జితేంద్ర సింగ్ సమావేశమయ్యారు.

అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఏపీపీఏ) అనేది డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ అందించే 10 నెలల కోర్సు, ఇది డాక్టర్ జితేంద్ర సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది. అఖిల భారత సర్వీసులు, రక్షణ రంగ అధికారులు, కేంద్ర సర్వీసులకు చెందిన ఉన్నతాధికారులు భారత ప్రభుత్వంలో ఉపకార్యదర్శి/ సంచాలకులు లేదా అంతకంటే ఎక్కువ/సమాన హోదాలో ఉన్న అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వారికి పంజాబ్ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని ప్రదానం చేస్తుంది. ఐఐపీఏ 1975 నుంచి ఈ కోర్సును నిర్వహిస్తోంది.

ఎపిపిఎ సర్ణోత్సవాలను ఉద్దేశించి కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యులు), ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యులు), పిఎంఓ, అణు శక్తి విభాగం, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో భాగం కావడంపై పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశించిన విధంగా భవిష్యత్తును సిద్ధం చేయడానికి ప్రభుత్వానికి సేవలందిస్తున్న అధికారులకు అందించే అడ్వాన్స్‌డ్ కోర్సులు కీలకమని ఆయన అన్నారు. ప్రభుత్వోద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.., సిబ్బంది పరివర్తనను, సామర్థ్యాన్ని పెంపు కోసం, నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి 'మిషన్ కర్మయోగి' ప్రారంభించామని మంత్రి తెలిపారు. సిబ్బంది విధులు నిర్వర్తించేటప్పుడు నేర్చుకోవడాన్ని నిత్య విద్యార్థిగా ఉంటూ, సాధనను కొనసాగిస్తూ, తోటివారి అభ్యసనను కూడా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వ్యక్తిగతంగా తాను కూడా ప్రతిరోజూ ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.

డా. జితేంద్ర సింగ్ ఏపీపీఏపై మాట్లాడుతూ.. అమృత్ కాల్ లో 2047 నాటి నవాళ్లకు ప్రతిస్పందించడానికి అవసరమైన సామర్థ్యాలతో అధికారులను సన్నద్ధం చేయడానికి మిషన్ కర్మయోగి ఫ్రేమ్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సరైన దృక్పథాన్ని, నైపుణ్యాలను, జ్ఞానాన్ని అందించడం, ప్రజా కేంద్రీకృత పాలన విధానాన్ని అందించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ప్రజాసేవలో తన అనుభవాన్ని, సుపరిపాలనపై విజ్ఞతను డాక్టర్ జితేంద్ర సింగ్ సమావేశంలో పంచుకున్నారు. పౌరుల సాధికారత కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పాలనలో నియమ ఆధారిత విధానం నుండి పాత్ర ఆధారిత విధానానికి మారడానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కమ్యూనికేషన్, మానవ సంబంధ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పాల్గొనేవారికి ఆయన మార్గనిర్దేశం చేశారు. తీవ్రవాదం, దాని ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా పాలనాధికారి, రక్షణ శాఖ అధికారి సంయుక్త సహకారంతో ముందుకెళ్తున్న ప్రాంతాలను ప్రస్తావిస్తూ మంత్రి సమావేశంలో పాల్గొన్నవారితో పంచుకున్నారు. ఫిర్యాదుల పరిష్కారం, భవిష్యత్తులో అవసరమైన అభివృద్ధి నమూనాలకు మార్గనిర్దేశం చేయడానికి సూచీల అభివృద్ధి ద్వారా పరిపాలన చేస్తున్నట్లు, ప్రభుత్వ విధానాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రధానంగా ప్రస్తావించారు. భవిష్యత్తులో శరవేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధికారులను అభివృద్ధి చేసేందుకు పరిపాలనా సంస్కరణల శాఖ విజన్ డాక్యుమెంట్ తో పాటు సామర్థ్యాన్ని పెంపొందించే కమిషన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉండాలని, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఏదేమైనా, మానవ జోక్యం ఎల్లప్పుడూ అవసరమని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారం తర్వాత పరిష్కరించబడిన కేసుల ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి హ్యూమన్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పరిపాలనలో దేశ నైపుణ్యం గురించి మంత్రి ప్రస్తావిస్తూ, "భూసంస్కరణల పరంగా 'స్వామిత్వ' కార్యక్రమం ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది" అని అన్నారు. నేషనల్ క్వాంటమ్ మిషన్ భవిష్యత్తుకు ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారుల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని భవిష్యత్తులో వాటిని ప్రవేశపెడతామని డా. జితేంద్ర సింగ్ హామీ ఇచ్చారు.

ఐఐపీఏ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్.ఎన్.త్రిపాఠి మాట్లాడుతూ, మంత్రి నిరంతర మార్గదర్శకత్వం, చురుకైన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అనేక సానుకూల చర్యలకు మద్దతు ఇచ్చారని ఆయన చెప్పారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీపీటీ) జాయింట్ సెక్రటరీ (ట్రైనింగ్) డాక్టర్ నీలా మోహనన్ మాట్లాడుతూ, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి శాఖకు మార్గనిర్దేశం చేసినందుకు డాక్టర్ జితేంద్ర సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ. అమితాబ్ రంజన్, ఐఐపీఏ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ నీతూ జైన్, డాక్టర్ సాకేత్ బిహారీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్షణ, వాయు, నావిక దళాలు, సివిల్ సర్వీసులకు చెందిన 30 మంది ఉన్నతాధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధానమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జులై 4 :పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్ సభలో జరిగిన చర్చకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమాధానం ఇచ్చారు.

సభనుద్దేశించి ప్రసంగించిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేస్తూ ఆ ప్రసంగంలో వికసిత్ భారత్ ఆలోచనకే ప్రాధాన్యం ఇచ్చినట్టు చెప్పారు. అలాగే రాష్ట్రపతి తన ప్రసంగంలో అనేక కీలక అంశాలు ప్రస్తావించారని చక్కని మార్గనిర్దేశం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగంపై నిన్న, నేడు పలువురు సభ్యులు తమ అభిప్రాయాలు తెలియచేశారని, సభా నిబంధనలను గౌరవించి రాష్ట్రపతి ప్రసంగంపై తమ అభిప్రాయాలు తెలియచేసినందుకు తొలిసారిగా లోక్ సభ సభ్యులైన వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి ప్రవర్తనా ధోరణి కూడా పరిణతి చెందిన సభ్యులకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉందని, వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు సభలో చర్చను సుసంపన్నం చేశాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రపంచంలోనే అతి పెద్ద ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకుని ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ఓటర్లకు కూడా ధన్యవాదాలు తెలియచేస్తూ ప్రజలు వరుసగా మూడో సారి కూడా ప్రస్తుత ప్రభుత్వాన్నే ఎన్నుకున్నారని, ఇది ప్రజాస్వామ్య ప్రపంచానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేసిన పనులే వోటర్ల నిర్ణయానికి పునాది అని, "జన్ సేవ హి ప్రభు సేవ" అంటే మానవ సేవే మాధవ సేవ అన్నది మాత్రమే ప్రభుత్వ కట్టుబాటు అని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత తొలిసారిగా అతి తక్కువ వ్యవధిలో 25 కోట్ల మంది పైగా పేదలను పేదరికం నుంచి వెలుపలికి తెచ్చినట్టు ఆయన ప్రస్తావించారు.

2014 సంవత్సరం తర్వాత ప్రభుత్వం అవినీతిని ఏ మాత్రం సహించని వైఖరి అవలంబించిందంటూ ఆ కారణం గానే ఓటర్లు తమను తిరిగి అధికారం లోకి తెచ్చారని పునరుదాటించారు. "నేడు భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచ వ్యాప్తంగా మెరుగుపడింది. నేడు ప్రతీ ఒక్క భారతీయుడు గర్వపడుతున్నాడు" అని ఆయన అన్నారు. తన ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, పని అన్నింటిలోనూ భారతదేశమే ప్రాధాన్యతాంశమని శ్రీ మోదీ వెల్లడించారు. ప్రపంచ యవనికపై భారతదేశం పట్ల దృక్పథం ఎంతో మారిందని, అందుకు ప్రతీ భారతీ యుడు గర్వపడుతున్నాడని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలు లేదా నిర్ణయాలకు "జాతి ప్రథమం" అన్నదే ప్రాతిపదిక అని, ఆ విశ్వాసంతోనే దేశం యావత్తు సంస్కరణల ప్రక్రియను ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ప్రధానమంత్రి శ్రీ మోదీ చెప్పారు. గత 10 సంవత్సరాల కాలంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ మంత్రం, "సర్వ పంత్ సంభవ్"అంటే అన్ని మతాలు సమానం అనే సిద్ధాంతం ఆధారంగానే ప్రజలకు సేవలంది చేందుకు ప్రభుత్వం పని చేసిందని తెలిపారు.

భారతదేశం దీర్ఘకాలం పాటు బుజ్జగింపు రాజకీయాలు, బుజ్జగింపు పాలనా ధోరణులు దీర్ఘకాలంగా అనుసరించిందని శ్రీ మోదీ అన్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వం సంతృప్తితో కూడిన సెక్యులరిజం, ప్రజల సమ్మతి కోసం పని చేసిందని చెప్పారు. తన వరకు సంతృప్తి అంటే వివిధ ప్రభుత్వ విధానాల వట్ల పరిపూర్ణత సాధించడం, చరుసలోని చివరి వ్యక్తికి కూడా సేవ చేయడం అని ప్రధానమంత్ర నొక్కి చెప్పారు. తన వరకు సంతృప్తత అంటే సామాజిక న్యాయం, సెక్యులరిజం చిత్తశుద్ధితో ఆచరిండమేనని, మూడో సారి కూడా అధికారం చేపట్టేలా ప్రజలు ఆ వైఖరిని ఆమోదించారని శ్రీ మోదీ అన్నారు.

ఈ ఎన్నిక భారతదేశ ప్రజల పరిణతిని, ఆదర్శాన్ని మరోసారి నిరూపించిందని ప్రధానమంత్రి చెప్పారు. "ప్రజలు మా విధానాలు, ఆలోచనలు, కట్టుబాటు పట్ల విశ్వాసం ప్రకటించారు" అని ప్రధానమంత్రి తెలిపారు. అలాగే వికసిత్ భారత్ సంకల్పానికి కూడా ప్రజలు ఈ ఎన్నిక ద్వారా ఆమోదముద్ర వేశారని వ్యాఖ్యానించారు.

అభివృద్ధి చెందిన భారత్ ప్రాధాన్యతను నొక్కి చెబుతూ దేశం పురోగమిస్తే ప్రతీ ఒక్క పౌరుని కలలు సాకారం అవుతాయి. అదే సమయంలో భవిష్యత్ తరాల ఆకాంక్షలు నెరవేరేందుకు బలమైన పునాది పడుతుంది అని ప్రధానమంత్రి అన్నారు. అభివృద్ధి చెందిన భారత్ ప్రయోజనాలు అంది పుచ్చుకునేందుకు ప్రజలందరూ అర్హులేనని ఆయన చెప్పారు. పూర్వపు తరాలన్నీ ఆ ప్రయోజనాల కోసం ఎంతగానో ఎదురు చూశారన్నారు. వికసిత్ భారత్ సాకారంతో దేశంలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రజల జీవన స్థితిగతులు, జీవన నాణ్యత ఎంతో పెరుగుతాయని; ప్రజలను గర్వపడేలా చేయడంతో పాటు అనేక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. "ప్రపంచంలోని ఇతర అభివృద్ధి చెందిన నగరాల రీతిలోనే భారత నగరాలు కూడా సమాన భాగస్వాములు వుతాయి" అని హామీ ఇచ్చారు.

వికసిత్ భారత్ అంటే దేశంలోని ప్రతీ ఒక్క పౌరునికి బహుళ, సమానావకాశాలు అందుబాటులోకి రావడమని ప్రధానమంత్రి చెప్పారు. ప్రతీ ఒక్కరికీ నైపుణ్యాలు, వనరులు, సామర్థ్యానికి లోబడి వృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుందన్నారు.

వికసిత్ భారత్ కల సాకారం చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని ప్రధానమంత్రి శ్రీ మోదీ హామీ ఇచ్చారు. "మాకున్న సమయంలో ప్రతీ ఒక్క క్షణం, మా శరీరంలో ప్రతీ ఒక్క కణం వికసిత్ భారత్ సాకారం చేయడానికే" అంటే "2047 కోసం 24 బై 7" అన్నది తమ కట్టుబాటు అని తెలిపారు.

2014 సంవత్సరానికి ముందు కాలం నాటి పరిస్థితి గురించి ప్రధానమంత్రి గుర్తు చేస్తూ నాడు యావద్దేశం ఎంతో నిరాశావహ స్థితిలో ఉందన్నారు. పౌరుల్లో విశ్వాసం కోల్పోవడం జాతి మొత్తానికే పెద్ద నష్టమని, ఆ స్థితి అందరిలోనూ నిరాశావహ స్థితిని కల్పించిందని ప్రధానమంత్రి చెప్పారు. అది కుంభకోణాలు, విధానపరమైన క్రియారాహిత్యం రాజ్యం ఏలిన కాలమని పేర్కొంటూ దేశం అత్యంత ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవడమే అందుకు తార్కాణమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఆశలన్నీ పూర్తిగా పదిలేసుకున్నారని చెప్పారు. ఇల్లు కావచ్చు, గ్యాస్ కనెక్షన్ కావచ్చు, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలు అందుకోవడం కావచ్చు అన్నింటికీ లంచం ఒక సాధారణ నియమంగా మారిపోయిందని చెప్పారు.

2014 సంవత్సరానికి ముందు దేశ ప్రజలు తాము రోజువారీ అనుభవిస్తున్న దుర్భర జీవితానికి కారణం విధిరాత అని నిందించుకోవడం పరిపాటి అయిందని ప్రధానమంత్రి చెప్పారు. "అలాంటి సమయంలో వారు మమ్మల్ని ఎన్నుకున్నారు. మార్పునకు నాంది పలికారు" అని చెప్పారు.

ఏదీ సాధ్యం కాదు అనే భావన నుంచి ఏదైనా సాధ్యమే అనే భావనలోకి ప్రజల ఆలోచనా ధోరణిని మార్చే దిశగా ప్రభుత్వం చేసిన కృషిని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ విజయాలను ఒక్కోటిగా తెలియచేస్తూ 5జి సేవలు విజయవంతంగా ప్రవేశపెట్టడం, గరిష్ఠ స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని సాధించడం, బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్ఠం చేయగల విధంగా పరివర్తిత విధానాలు అనుసరించడం, ఉగ్రవాదాన్ని ఏ మాత్రం సహించని విధానం అనుసరించడం, 370 అధికరణం రద్దు వాటిలో ప్రధానమైనవని చెప్పారు. "370వ అధికరణం గోడలు బద్దలు కొట్టడంతో ప్రజాస్వామ్యం బలోపేతం అయింది" అంటూ ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగిందని తెలియచేశారు.

"140 కోట్ల మంది పౌరుల నమ్మకం, ఆకాంక్షలు, విశ్వాసమే అభివృద్ధికి చోదకశక్తి" అని ప్రధాన మంత్రి అన్నారు. కట్టుబాటుతోనే ఈ విశ్వాసం ఏర్పడిందన్నారు.

నేడు పౌరులందరూ అభివృద్ధి చెందిన భారత్ నిర్మించాలన్న సంకల్పంతో స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉన్న తరహాలో ఎంతో ఉత్సాహంగా, విశ్వాసంగా ఉన్నారని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. గత 10 సంవత్సరాల కాలంలో దేశం సాధించిన పురోగతిని కొనియాడుతూ "నేడు భారత్ తనతో తనే పోటీ పడాల్సిన అవసరం ఉంది. మనం అన్ని రికార్డులను బ్రేక్ చేసి దేశాన్ని తదుపరి లెవెల్ కి నడిపించాలి" అని ప్రధానమంత్రి చెప్పారు. భారతదేశం గత 10 సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధి ఇతరులకు ఒక బెంచ్ మార్క్ అయిందని పిఎం శ్రీ మోదీ అన్నారు. "మేంద ప్రతీ ఒక్క రంగాన్ని తదుపరి లెవెల్ కి నడిపిస్తాం" అంటూ దేశం వేగవంతమైన పురోగతి సాధించగలదన్న విశ్వాసం ఆయన ప్రకటించారు.

గత 10 సంవత్సరాల కాలంలో భారతదేశం ప్రపంచంలో 10వ ఆర్థిక వ్యవస్థ స్థాయి నుంచి 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి ఎదిగిందని చెబుతూ త్వరలోనే ప్రపంచంలోని 3వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్న విశ్వాసం శ్రీ మోదీ ప్రకటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద మొబైల్ ఫోన్ల తయారీ, ఎగుమతి దేశం అని చెప్పారు. తమ ప్రభుత్వ మూడో విడత అధికార కాలంలో సెమికండక్టర్ల విభాగంలో కూడా ఆ స్థాయిని చేరకుంటామని ప్రధాన మంత్రి శ్రీ మోదీ విశ్వాసం ప్రకటించారు. జాతి కొత్త మైలురాళ్లు నమోదు చేస్తూ నూతన శిఖరాలకు చేరుతున్న ప్పటికీ ప్రభుత్వం సగటు పౌరుల సేవకే ప్రాధాన్యం ఇస్తుందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. తమ అధికార కాలంలో 4 కోట్ల పక్కా ఇళ్లు పేదలకు అందించామని, రాబోయే రోజుల్లో మరో 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని శ్రీ మోదీ చెప్పారు. దేశంలో పెరుగుతున్న మహిళల స్వయం సహాయక గ్రూప్ ల గురించి ప్రస్తావిస్తూ 3 కోట్ల లక్షాధికారి దీదీలను తయారు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు.

తమ మూడో విడత అధికార కాలంలో మూడింతలు వేగంగా పని చేసి మూడు రెట్లు అధిక ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నట్టు ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు.

60 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత దేశంలో తమ ప్రభుత్వం వరుసగా మూడో సారి కూడా అధికారంలోకి వచ్చిందంటూ తాము ప్రజల్లో కలుగచేసిన విశ్వాసం, అలుపెరుగని కృషి అందుకు కారణమని ప్రధానమంత్రి అన్నారు. "సంకుచిత రాజకీయాల ద్వారా ఇలాంటి ఘనత సాధించలేం, కేవలం ప్రజల ఆశీస్సులతోనే అవి సాధ్యం" అంటూ ప్రజలు సుస్థిరత, కొనసాగింపునే ఎంచుకున

జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన ఎంపీ డీకే అరుణ..

మహబూబ్‌నగర్, జులై 4 :కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎంపీ డీకే అరుణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయితే మహబూబ్ నగర్ ఎంపీగా గెలిచి మొదటిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆమెకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముఖద్వారం అయిన తిమ్మాపూర్ గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీకే అరుణకు పుష్పగుచ్చం అందజేసి పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ రికార్డుల దగ్ధంపై పవన్ కల్యాణ్ సీరియస్.. బాధ్యులపై చర్యలకు ఆదేశం

అమరావతి, జులై 4 : విజయవాడలోని కృష్ణా కరకట్టపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను దహనం చేసిన ఘటనపై పీపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దస్త్రాల దహనం వెనుక ఎవరెవరు ఉన్నారనే విషయంపై అధికారులను ఆయన ఆరా తీశారు. దగ్ధమైన ఫైల్స్, రికార్డుల వివరాలను తక్షణమే అందించాలని ఆదేశించారు.

ప్రభుత్వ రికార్డుల దహనానికి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశించారు. పీసీబీ కార్యాలయాల్లో ఫైల్స్, రిపోర్టులు ఏ మేరకు భద్రంగా ఉన్నాయి? భద్రపరిచేందుకు అనుసరిస్తున్న విధానాలు ఏంటో వెల్లడించాలని సూచించారు. ఇక, కరకట్టపై దస్త్రాలను తగులబెట్టిన అంశంపై పూర్తిస్థాయి విచారణకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దస్త్రాలతో పాటు కంప్యూటర్ హార్డ్ డిస్కులు, గుర్తింపు కార్డులు కూడా ఉండటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది.

విజయవాడలో ప్రభుత్వ రికార్డులను దగ్ధం చేసేందుకు యత్నించిన ఇద్దర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకర్ని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ చైర్మన్ సమీర్ శర్మ కారు డ్రైవర్ నాగరాజుగా పోలీసులు గుర్తించారు.

మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన రికార్డులను గుట్టుచప్పుడు కాకుండా ధ్వంసం చేసేందుకు డ్రైవర్ నాగరాజు ప్రయత్నించారు. రామారావు అనే యువకుడితో కలిసి కారులో యనమలకుదురు కట్ట వద్దకు వచ్చిన నాగరాజు.. బస్తాల్లో తీసుకొచ్చిన రికార్డులను తగులబెట్టాడు. ఇది గమనించిన స్థానికులు అనుమానంతో వారిని నిలదీశారు. దీంతో భయపడిపోయిన నాగరాజు, రామారావు అక్కడి నుంచి కారులో పరారయ్యారు. ఈ ఘటనలో మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందిన పలు పత్రాలు, హార్డ్ డిస్కులు, లెటర్ హెడ్స్, క్యాసెట్స్ దగ్ధమయ్యాయి.

స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెనమలూరు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పీసీబీ మాజీ చైర్మన్ సమీర్ శర్మ ఆదేశాల మేరకే తాను పత్రాలు తగులబెట్టినట్లు నాగరాజు వెల్లడించినట్లు తెలుస్తోంది. కాగా, ఈ ఫైల్స్‌ను ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? ఎందుకు తగులబెట్టారు? అనే దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

అల్జీమర్స్‌కు జాగ్రత్తగా ఉండండి ఇలా-డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: అల్జీమర్స్ కు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి సూచించారు.మాజీ కేంద్రమంత్రి జార్జ్ ఫెర్నాండేజ్, మాజీ ఐఏఎస్ అధికారి చాలా కాలం పాటు ప్రజలకు సేవలు అందించిన జన్నత్ హుస్సేన్ లాంటివారు అల్జీమర్స్ తో బాధపడ్డారు. ఇటీవల కాలంలో ఇలా అల్జీమర్స్ భారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. మనిషి జ్ఞాపకాలను మాయం చేసి, మెదడు పనితీరును దారుణంగా దెబ్బతీసే వ్యాధి ఇది. ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం ఒక శాతం కేసులో మాత్రమే అల్జీమర్స్ జన్యుపరంగా సంక్రమిస్తుంది. మిగిలిన 99 శాతం కేసుల్లో మెదడులో వచ్చిన మార్పుల వల్ల ఈ వ్యాధి వస్తుంది. అయితే అల్జీమర్స్ ఒక్కసారిగా వచ్చి మీద పడిపోదు. క్రమేపీ మెదడు పనితీరు దెబ్బ తింటూ ఉంటుంది. ఈ క్రమంలో కనిపించే లక్షణాలను చాలా మంది పట్టించుకోరు. వృద్ధాప్యం వల్ల వచ్చే మతిమరుపు అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. బీపీ, మెదడు వాపు వ్యాధి వంటివి వచ్చినప్పుడు సరైన చికిత్స తీసుకోకపోతే వారికి వృద్ధాప్యంలో అల్జీమర్స్ ముప్పు ఉంటుందని లిల్లీ మేరి పేర్కొన్నారు. తగ్గటానికి మందులు అందుబాటులో లేవని, మేనేజ్ చేయడానికి మాత్రమే మందులు ఉపయోగిస్తారని డాక్టర్ లిల్లీ మేరి వివరించారు.

అల్జీమర్స్ అంటే..

మనిషి అంటే.. వట్టి శరీరమే కాదు. అనుభవాలు, మేదస్సు, జ్ఞాపకాల సమాహారం. రకరకాల కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని రాటతేలి విస్తృత అనుభవాన్ని సంపాదించిన ఒక మనిషి. ఆ అనుభవాలను జ్ఞాపకాలను పూర్తిగా మర్చిపోతే! భార్యా పిల్లలను సైతం గుర్తుపట్టలేనంతగా అయిపోతే! సంత పేరు.. ఉండే ఊరు.. చిరునామా.. అన్ని ఆ మెదడు లోంచి కాళీ అయిపోతే? ఆ పరిస్థితిని వైద్య పరిభాషలో అల్జీమర్స్ అంటారు. వయసు పెరిగే కొద్దీ కొందరికి మతిమరుపు రావటం సహజమే. అలాంటివారికి వారు మర్చిపోయిన విషయాన్ని గుర్తు చేస్తే వెంటనే గుర్తొస్తుంది. అల్జీమర్స్ బాధితుల మతిమరుపు అలా కాదు. వారికి ఏదైనా విషయం గుర్తు చేసినా.. మరో నిమిషమే మళ్లీ మర్చిపోతారు. ఒకే విషయాన్ని పదే పదే మాట్లాడతారు. ఒకే ప్రశ్న పదేపదే వేస్తారు. దీనికి కారణం వారి మెదడు సామర్థ్యం క్రమేపీ సన్నగిల్లిపోతుండటమే. అల్జీమర్స్ బాధితుల జ్ఞాపక శక్తి నానాటికి తగ్గిపోతుంది. ఆలోచించే సామర్థ్యం నశిస్తుంది. 1906లో జర్మనీకి చెందిన డాక్టర్ అలో ఈజ్ అల్జీమర్స్ అనే వైద్యుడు ఈ వ్యాధిని తొలిసారి గుర్తించారు. అసాధారణ మతిమరుపు, భాషా సమస్యలు అనూహ్య ప్రవర్తనతో బాధపడుతున్న ఒక మహిళ చనిపోయాక ఆమె మెదడుపై పరిశోధన చేశారు. ఆమె మెదడులో అమిలాయిడ్ ప్లేక్స్ ను, నాడులను కప్పివేసినట్లుగా ఉన్న ఫైబర్లను, నాడుల మధ్య అనుసంధానం లేకపోవడాన్ని గుర్తించారు. ఇవే ఆమె సమస్యకు కారణమని గుర్తించారు. అందుకే ఈ వ్యాధికి ఆయన పేరు పెట్టారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

లక్షణాలు ఇవి

జ్ఞాపకశక్తి నశిస్తుంది. కానీ... బాగా పాత ఘటనలు జ్ఞాపకాలు మాత్రం గుర్తుంటాయి. మాటల్లో తేడా, తడబాటు వస్తాయి. అనర్గళంగా మాట్లాడలేరు. ఒక పదానికి బదులు మరో పదం వాడతారు. ఇప్పుడే జరిగిన ఘటనలను వెంటనే మర్చిపోతారు. బయటకు వెళ్లిన సమయంలో ఇంటిదారి మరచి మరో మార్గంలో వెళ్తారు. ఏకాగ్రత లోపిస్తుంది. తెలియకుండా మూత్ర విసర్జన అయిపోతుంది.

బీపీతో జరభద్రం

కొందరికి బీపీ ఎక్కువగా ఉంటుంది. అది మనుషుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువ కాలం సరైన చికిత్స చేయించుకోకపోతే.. మెదడులోని రసాయనాల కూర్పులో మార్పులతో అల్జీమర్స్ వచ్చే అవకాశం ఉంది.

నిర్ధారణ ఇలా

ఎమ్మారై, పెట్ స్కానింగ్ ద్వారా దీనిని గుర్తిస్తారు. రక్త పరీక్షలు చేసి కూడా నిర్ధారిస్తారు.

మెదడుకు పదును.. కంటికి నిద్ర..

బోర్డు గేములు ఆడటం, సుడోకు, పజిల్స్ వంటి వాటిని పూర్తి చేయడం ద్వారా మెదడును చురుకుగా ఉంచుకోవాలి. దీని వల్ల జ్ఞాపక శక్తికి సంబంధించిన నరాలు నిర్వీర్యం కాకుండా ఉంటాయి. ఇష్టమైన పుస్తకాలు చదవాలి. మానసికంగా, శారీరకంగా చురుగ్గా ఉండాలి. మద్యం పొగ తాగటం మానేయాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. విటమిన్ బి-12 ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. క్యారెట్లు, ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవాలి. రాత్రి సమయంలో తప్పనిసరిగా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. వ్యాయామం, ధ్యానం, యోగా వంటి నిత్యం చేయాలి. ఉదయం పూట వాకింగ్ చేయడం మంచిది. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలి . బీపీ, షుగర్, థైరాయిడ్ బి-12 లోపం వంటి సమస్యలు ఉంటే వారిని నియంత్రణలో పెట్టుకోవాలి అని డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

పండ్లు, ఒమేగా-3 ఫ్యాటి యాసిడ్స్

పండ్లు ఎక్కువగా తినే వారికి అల్జీమర్స్ ముప్పు తక్కువ అని అమెరికాలో ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో తేలింది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా తీసుకుంటే అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువ ఉంటాయని నిపుణులు అభిప్రాయం. చేపలు, తృణధాన్యాలు తరచుగా తీసుకుంటే మంచిది అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

జులైలో తిరుపతి కోదండరామాలయంలో జరిగే విశేష ఉత్సవాలు

తిరుపతి, జులై 4 :తిరుపతి లోని కోదండరామాలయంలో జులై నెలలో జరిగే పలు విశేష ఉత్సవాల వివరాలను టీటీడీ వెల్లడించింది. జులై 6, 13, 20, 27వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం, సాయంత్రం 5 గంటలకు ఊంజల్‌సేవను అర్చకులు నిర్వహిస్తారని అధికారులు వివరించారు.

5న అమావాస్య సందర్భంగా ఉదయం సహస్ర కలశాభిషేకం, రాత్రి 7 గంటలకు హనుమంత వాహనసేవ, 6న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తారని చెప్పారు. 16న ఆణివార ఆస్థానం, 21న పౌర్ణమి సందర్భంగా ఉదయం అష్టోత్తర శతకలశాభిషేకం, 30 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 69,632 మంది భక్తులు దర్శించుకోగా 30,179 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ కి రూ. 3.32 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య

మహబూబాబాద్, జులై 4 :(నేటినిజం ప్రతినిధి): సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని గురువారం పెద్దవంగర మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జి ఎం పి ఎస్ ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి యాదవులంతా నివాళులర్పించారు. అనంతరం జిఎంపిఎన్ మండల ప్రధాన కార్యదర్శి కందుల బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి కానీ 19వ శతాబ్దంలో ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటమే సాయుధ పోరాటం. ఈ సాయుధ పోరాటంలో తొలి అమరుడు నైజాం తూటాలకు నేలరాలిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. తెలంగాణలో నిజాం విరంకుశ పాలన నుండి విముక్తి పొందడానికి అలుపెరుగని పోరాటం చేసిన మహావీరుడు అని కొనియాడారు. 1) 50 ఏళ్లు నిండిన యాదవులకు ఆసరా పెన్షన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2) ప్రమాదవశాత్తు మృతి చెందిన యాదవులకు రూపాయలు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. 3) అర్హత కలిగి ఉన్న యాదవులకు గొర్రెల పెంపకానికి రాయితీతో కూడిన రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. 4) గొర్రెలు మేకలు వేయడానికి ప్రతి గ్రామంలో 100 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి గ్రామ సొసైటీలకు అందించాలి. 5) ప్రధాన కూడళ్లలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ గౌరవ సలహాదారులు బొమ్మరబోయిన రాజు యాదవ్,కందుల శ్రీశైలం యాదవ్, కుమ్మరి రామ్మూర్తి యాదవ్,భారీ విక్రమ్ యాదవ్, కార్తిక్ యాదవ్, ఊషయ్య యాదవ్,కొమ్మనబోయిన సుభాష్ యాదవ్, కుమార్ యాదవ్, యాకరాజు యాదవ్, వీరన్న యాదవ్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నిలోఫర్‌లో ఆకస్మిక తనిఖీ.. చిన్నారుల అనారోగ్య సమస్యలు తెలుసుకుని కలెక్టర్ ఉద్వేగం

హైదరాబాద్, జులై 4 : ఓ చిట్టి తల్లి గుండెకు రంధ్రం.. ఇంకొకరికి బ్లడ్ ఇన్‌ఫెక్షన్.. ఇలా ఒక్కొక్కరు..ఒక్కో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల పరిస్థితులను తెలుసుకొని.. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉద్వేగానికి గురయ్యారు. నిలోఫర్ ఆసుపత్రిని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా వార్డుల్లోకి వెళ్లి వైద్య సేవలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులతో మాట్లాడి వైద్య సేవలు తక్షణం అందుతున్నాయా.. లేదా.. అని ఆరా తీశారు. రెండున్నర గంటల పాటు ప్రతి ఒక్క వార్డును పరిశీలించారు.

అనంతరం నిలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణితో కలిసి వైద్య సేవలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులతో మాట్లాడి వైద్య సేవలు తక్షణం అందుతున్నాయా.. లేదా.. అని ఆరా తీశారు. రెండున్నర గంటల పాటు ప్రతి ఒక్క వార్డును పరిశీలించారు.

అనంతరం నిలోఫర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణితో కలిసి ఇంటెన్సివ్ కేర్ బ్లాక్, డయాగ్నస్టిక్ ల్యాబ్, రక్త కేంద్రం, క్వాలిటీ కంట్రోల్ రూం, సీసీటీవీ, ఫిజియోథెరపీ, పిరియాడికల్ సర్జికల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్ తదితర బ్లాక్‌లను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టుకతో వచ్చే లోపాలతో పిల్లలు జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి రాకుండా వైద్యులు సకాలంలో వైద్యం అందించాలని సూచించారు.

చికిత్స అందించడంలో వైద్యులు నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంపై ఎస్సీహెచ్ఓలు, ఆర్‌బీఎస్‌కే వైద్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ వెంకట్, వైద్యులు ప్రసాద్, నాగజ్యోతి, రామ్ రెడ్డి, కల్యాణి శ్రీనివాస్, గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాగా, రెండ్రోజులుగా నిలోఫర్ దవాఖానను హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు సందర్శించారు. ఈనెల 2న నిలోఫర్ హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ స్థానిక ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ఉస్మానియా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. నరేందర్‌కుమార్‌లతో కలిసి హెడీఎస్ సమావేశం నిర్వహించారు. అంతకు ముందు కలెక్టర్ శశాంక్ దవాఖాన మొత్తం కలియతిరిగారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయలను పరిశీలించారు.

ఢిల్లీ చేతుల్లో నలుగురి మధ్య నలిగిపోతున్న తెలంగాణ..

న్యూఢిల్లీ, జులై 4 :ఢిల్లీ చేతుల్లో సీఎం రేవంత్ బందీ ఐనారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్రీవ్ర స్థాయిలో విమర్శించారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని హడావుడి చేస్తూ.. స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ కోసం రేవంత్ రెడ్డి గారు ఇన్ని సార్లు ఢిల్లీకి ప్రాధేయపడాల్సిన అవసరం ఏం ఉందంటూ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షకులు, రాజ్యాంగాన్ని మేమే రక్షిస్తున్నామని మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగ పరంగా ముఖ్యమంత్రికి ఉన్న అధికారాలను నిర్వహించుకునే విషయంలో ఏమాత్రం ముందుకు సాగనీయడం లేదని వారి ద్వంద ప్రమాణాలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ సొంత బలంతో అధికారంలో వచ్చి...ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం తర్వాత కేబీనేట్ లోని కీలక శాఖలన్నీ ఆయన వద్దే ఉండడంతో పరిపాలన కుంటుపడుతున్నా మంత్రి వర్గ విస్తరణ ముందుకు పడడం లేదని ఎద్దేవా చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పదరాని పాట్లు పడుతున్నా.. రాష్ట్రంలో ఉండి అధిష్టానాన్ని ఎంత ప్రసన్నం చేసుకుందామనుకున్నా కూడా పాలనాపరమైన నిర్ణయాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి స్వేచ్ఛ లేదన్నది నిజమన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, ఇప్పటి తెలంగాణలో ముఖ్యమంత్రులను అవమానించడం లో కాంగ్రెస్ పార్టీకి కొత్తేం కాదంటూ ..పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోకుండా అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఘనత ప్రతీసారి ఢిల్లీకి వెళ్తున్న రేవంత్ రెడ్డి గారిని చూస్తుంటే స్పష్టంగా అర్థమవుతోందని విమర్శలు గుప్పించారు. మూడు నెలల్లోనే సొంత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారిని ముప్పుతిప్పలు పెట్టి.. ఆరు నెలలు దాటినా కూడా అడుగు ముందుకు వేయకుండా అడ్డుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ అధిష్టానమే అని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపాదాస్ మున్షి గారు ఒక రాజ్యాంగేతర శక్తిగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. ముందటి కాళ్లకు బంధం వేసి ముఖ్యమంత్రి గారి సొంత నిర్ణయాలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయవంతం అయిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు ఒక ప్రకటన చేసిన తర్వాత రెండు రోజులకే సవరణ చేస్తారని ఫైనల్ గా వివరణ ఇచ్చి అక్కడికే ముగించేస్తారని చెప్పారు.

ఇందుకు ఉదాహరణగారాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి సోనియా గాంధీ గారు ముఖ్య అతిథిగా వస్తారని చెప్పి ఆ తర్వాత సవరణ చేసి వివరణ ఇచ్చి కథ ముగించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి హామీలుగానే అధిష్టానం భావిస్తోందన్నారు.రేవంత్ రెడ్డి, దీపాదాస్ మున్షి, ఉత్తం కుమార్ రెడ్డి, కేసీఆర్ ఈ నలుగురి నాయకుల మధ్యలో తెలంగాణ రాష్ట్రం నలిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సొంత బలం ఉండగానే మూడు చేరికలు ఆరు అలకలు మాదిరిగా కథ సాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి విషయం కూడా అలానే ముందుకు సాగుతోందని, పాలనాపరమైన విషయంలో కూడా ఒక అడుగు మందుకు, ఆరు అడుగులు వెనక్కి అనే ధోరణిలో ఆరు నెలల కాలం గడిచిపోయినా సర్కారు మేలుకోవడం లేదని చురకలు అంటించారు. రాష్ట్రంలో రోజురోజుకు హత్యలు, రైతుల ఆత్మహత్యలు, మహిళల పట్ల మానభంగాలు, క్షీణించిన శాంతిభద్రతలను సమీక్షించకుండా ఢిల్లీకి వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవమానిస్తోందన్నారు.

అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు రేవంత్ రెడ్డి గారు ఢిల్లీలో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని వ్యంగ్యంగా అన్నారు. 4కోట్ల తెలంగాణ ప్రజలు సమస్యలతో తల్లిడిల్లుతున్నారు. కొత్తగా నలుగురు మంత్రులను తీసుకుంటే ఎంతా తీసుకోకపోతే ఎంతా..? అని ప్రశ్నించారు. మంత్రి వర్గ విస్తరణ కోసం పాలన పడకేసింది. శాంతి భద్రతలు క్షీణించాయి. ఈనెల 6వ తేదీన జరగబోయే తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో విభజన చట్టంలోని హామీల పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని విగ్రప్తి చేశారు. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి ఉందా..?? లేక, ఏదో ఒక కారణం చెప్పి ఈ కార్యక్రమాన్ని ఆపే అవకాశం ఉంది అనుమానం వ్యక్తం చేశారు. గతంలో కేంద్ర హెంమంత్రి అమిత్ షా గారు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాజకీయ మిత్రులు కేసీఆర్ గారు, జగన్ రెడ్డి గారు కలవలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది రేవంత్ రెడ్డా లేకా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానమా అని ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సూటిగ ప్రశ్నించారు.

సమన్వయంతో పనిచేద్దాం

హైదరాబాద్, జులై 4 :: వర్షాకాలం వేళ ఈవీడీఎం విభాగం, పోలీసులు సమన్వయంతో పనిచేసి నగరంలో వర్షం నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకుందామని ఈవీడీఎం కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రోడ్లపై వర్షం నీరు నిలిచిపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలపై ట్రై కమిషనరేట్లు (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ) పరిధిలో డీసీపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ పోలీసుల అధికారులతో బుధవారం రంగనాథ్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అధిక వర్షపాతం నమోదైనప్పుడు ఆక్రమణలకు గురైన ప్రాంతాల్లో పాటు వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిల్వకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలతో పాటు ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్న ఫుట్‌పాత్ వ్యాపారాలను తొలగించడం వంటి అంశాలపై చర్చించారు. కమిషనర్ రంగనాథ్ గాజుల రామారంలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. సర్వే నంబర్ 299, 300, 301, 298, 295 లలోని భూములను పరిశీలించారు.

ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్, జులై 4 :జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి బుధవారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అదనపు కమిషనర్ రవికిరణ్‌తో కలిసి నారాయణగూడ క్రాస్‌రోడ్, శంకర్‌మఠ్ వద్ద రాంకీ ఆర్ఎఫ్‌సీ వెహికల్ డ్రైవర్‌తో కమిషనర్ మాట్లాడి చెత్త తరలింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నారాయణగూడ ఫ్లై ఓవర్ సమీపంలో కొత్తగా నిర్మించిన మోడల్ మార్కెట్ పనుల విషయాన్ని అక్కడే ఉన్న చిరు వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రజా ప్రతినిధి తన ప్రాంతం, తన ప్రాంత ప్రజల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

-ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన నాయకులు ఉన్నారు.

-వారిని ఆదర్శంగా తీసుకొని ఈ ప్రాంతా అభివృద్ధికి పాటుపడాలి.

-తన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే ప్రజలు నాయకుల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారు.

-జడ్పిటిసిలు ఎంపీటీల వీడ్కోలు సమావేశం లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి మం దామోదర్ రాజనర్సింహ.

సంగారెడ్డి జూలై 04(నేటి నిజం ప్రతినిది) ఒక ప్రజా ప్రతినిధి తన ప్రాంత ప్రజల అభివృద్ధికి తన ప్రాంత అభివృద్ధికి ఒక స్పష్టమైన దృక్పథంతో ముందుకు పోతే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి. మంజుశ్రీ జైపాల్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కరించడానికి అలుపెరుగకుండా పనిచేసిన ఎంతో మంది నాయకులు ఉన్నారు అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. మారుమూల గ్రామాలకు నలువైపుల నుండి రెండు సౌకర్యాలు కల్పిస్తే కనెక్టివిటీ పెరిగి గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. రోడ్లు ,విద్

తెలంగాణ ప్రజల నిర్ణయం.. దేశ రైతాంగాన్ని నిరుత్సాహపరిచింది : కేసీఆర్

హైదరాబాద్, జులై 4 :ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్రవంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు.

ఎన్నికల ఫలితాలతో మహారాష్ట్ర ప్రజలు ఆవేదన చెందారు..

అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో రైతు రాజ్యాన్ని అందించగల దమ్మున్న కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. నల్ల చట్టాలను తెచ్చి తమ జీవితాలను, తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు. రైతుల మీద లాఠీఛార్జీ, కాల్పులు జరిపి 700 మంది రైతుల మరణానికి నాటి బీజేపీ సర్కార్ కారణమైందన్నారు.

అధైర్యపడొద్దని కార్యకర్తలకు భరోసా

దేశ రైతాంగ బాధలను తీర్చేందుకు నడుం కట్టిన బీఆర్ఎస్ కిసాన్ సర్కార్ నినాదంతో మహారాష్ట్ర నుంచి ఒక లైన్ తీసుకొని ముందుకు సాగిందని కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజల నుంచి అపూర్వస్పందన కానవచ్చిందన్నారు. తెలంగాణతో పాటు దేశ రైతాంగ ప్రగతికోసం బయలుదేరిన నేపథ్యంలో తెలంగాణ ప్రజల నిర్ణయం ఇతర రాష్ట్రాల రైతాంగాన్ని నిరుత్సాహపరిచిందని తెలిపారు. అయినా, ఏమాత్రం అధైర్యపడొద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని స్పష్టం చేశారు. 'ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష పాత్రకూడా శాశ్వతం కాదు. మనకు ప్రజాతీర్పే శిరోధార్యం. వారు ఎలాంటి పాత్రను అప్పగిస్తే దాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం సరియైన రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం. దానికి గెలుపు ఓటములతో సంబంధం ఉండదు. ప్రజల్లో కలిసివుంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలి' అని కేసీఆర్ పునరుద్ఘటించారు.

కార్యకర్తలకు కేసీఆర్ వినతి..

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన సాగు, తాగునీరు, నిరంతర విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సీఎంఆర్ఎఫ్ తదితర అనేక పథకాలను కూడా నేటి కాంగ్రెస్ కొనసాగించకపోవడంతో తెలంగాణ సమాజం తీవ్రంగా నష్టపోతున్నదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి సాధించడమే బీఆర్ఎస్ అంతిమలక్ష్యమని కేసీఆర్ స్పష్టం చేశారు. గెలుపోటములకు అతీతంగా నిరంతర కృషి కొనసాగించడమే మన కర్తవ్యమని కార్యకర్తలకు అధినేత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అభిమానులకు కేసీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. సమాచారం లేకుండా వచ్చి ఇబ్బందిపడొద్దని సూచించారు. తనను కలిసేందుకు ముందస్తు సమాచారం లేకుండా రావడంతో మీకూ నాకూ ఇబ్బందేనన్నారు. వచ్చేముందు సమాచారం లేదంటే అనుమతి తీసుకొని రావాలని కేసీఆర్ మరోసారి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. నియోజక వర్గాల పేర్లను పార్టీ ముందస్తుగా ప్రకటిస్తుందని.. ఆ ప్రకారం స్థానిక నాయకత్వాన్ని సమన్వయం చేసుకుంటూ తనను కలవడానికి రావాలని కోరారు.

వాయు కాలుష్యంతో భారత్‌లో ఏటా 33 వేల మరణాలు

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం 11.5 శాతం మరణాలు (దాదాపు 12,000 మంది) వాయు కాలుష్యం కారణంగా సంభవించి ఉండొచ్చని ప్రముఖ వైద్య పరిశోధన మాసపత్రిక లాన్సెట్‌లో ప్రచురితమైన ఓ నివేదిక అంచనా వేసింది. కాలుష్యం కారణంగా దేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తుందీ ఈ మహా నగరంలోనేనని తెలిపింది.భారత్ లోని మొత్తం పది నగరాలు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, పుణె, సిమ్లా, వారణాసిలో అధ్యయనం చేశారు. ఏటా ఈ నగరాల్లో దాదాపు 33 వేల మరణాలు వాయుకాలుష్యం కారణంగా సంభవించి ఉండొచ్చని నివేదిక తెలిపింది. సిమ్లాలో అత్యల్పంగా 59 మంది మరణించారు. అక్కడ సంభవిస్తున్న మరణాల్లో ఇది 3.7 శాతానికి సమానం. మొత్తం పది నగరాల్లో నమోదైన మరణాల్లో 7.2 శాతం కాలుష్యం వల్లేనని కుండబద్దలు కొట్టింది. భారత్ సహా విదేశీ పరిశోధకులు కలిసి ఈ అధ్యయనం చేశారు. పది నగరాల్లో పీఎం 2.5 కాలుష్య రేణువుల స్థాయి ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రామాణిక పరిమితులను మించాయని వెల్లడించింది.సంవత్సరంలో 99.8 శాతం రోజులు ఇదే పరిస్థితి ఉంటోందని తెలిపింది. 2008 నుంచి 2019 మధ్య పది నగరాల్లోని సివిల్ రిజిస్ట్రీల నుంచి మరణాల సమాచారాన్ని సేకరించారు. నగరాన్ని బట్టి మూడు నుంచి ఏడేళ్ల డేటా మాత్రమే వారికి లభించింది. మొత్తం 36 లక్షల మరణాలను అధ్యయనం చేశారు. మెసీన్ లెర్నింగ్ సాంకేతికతతో రూపొందించిన అత్యాధునిక పద్ధతుల ద్వారా పీఎం 2.5 రేణువుల స్థాయిలను అంచనా వేశారు. పీఎం 2.5 స్థాయిలు ప్రతీ క్యూబిక్ మీటరుకు 10 మైక్రోగ్రాములు పెరిగిన కొద్దీ మరణాలు 1.42 శాతం అధికమైనట్టు అధ్యయనం గుర్తించింది. పది నగరాల డేటాను కలిపినప్పుడు ఈ పరిస్థితి ఉందని తెలిపింది. విడివిడిగా గమనిస్తే నగరాల మధ్య వ్యత్యాసం భారీ గానే ఉందని పేర్కొంది.ఢిల్లీలో మరణాల సంఖ్య 0.31 శాతం పెరిగితే, బెంగళూరులో అది 3.06 శాతం పెరిగినట్టు వెల్లడించింది. పీఎం 2.5 స్థాయిలు పెరిగినప్పుడు కాలుష్యం అధికంగా ఉన్న నగరాలతో పోలిస్తే తక్కువ ఉన్న వాటిల్లోనే మరణాలు అధికమవుతున్నట్టు గుర్తించామని అధ్యయనం నిర్వహించిన పరిశోధకుల్లో ఒకరైన సెంటర్ ఫర్‌క్రానిక్ డిసీజ్ కంట్రోల్‌కు చెందిన సిద్ధార్థ్ మండల్ వెల్లడించారు. ఇలా వివిధ నగరాల్లో స్వల్పకాలంలో కాలుష్య ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేయడం భారత్‌లో ఇదే తొలిసారి అని మరో పరిశోధకుడు భార్గవ్ కృష్ణ తెలిపారు. భారతీయుల ఆరోగ్యంపై వాయు కాలుష్య ప్రభావానికి సంబంధించి కీలక విషయాలు దీంతో వెల్లడైనట్టు పేర్కొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య...

-జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి జూలై 04(నేటి నిజం ప్రతినిది) భూమికోసం,భుక్తి కోసం

, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి నెలకొరిగిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య చూపిన స్ఫూర్తిని కొనసాగించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

గురువారం శ్రీ దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా పోతిరెడ్డి పల్లి చౌరస్తా కి సమీపములోవున్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ , జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్నీ అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు . తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని, తెలంగాణలో భూస్వామ్యవాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అనిపేర్కొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమదానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , బిసి సంక్షేమఅధికారిజగదీష్ ,వెనుకబడిన తరగతుల కులసంఘం నాయకులు గొంట్యాల పండరి, కొప్పెరి వెంకట హరిహర కిషన్,పోల పుండరీకం, తాటికొండ అశోక్, నక్క రాఘవులు, యాగ్ని మురళి, కొడపాక యాదగిరి, సోమ రమేష్, రాజేంద్రప్రసాద్ , సంబంధిత అధికారులు, సిబ్బంది, హాస్టల్ వార్డెన్ లు, తదితరులు పాల్గొన్నారు.

బత్తిని సత్తయ్య గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి...

-సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం నేతల డిమాండ్...



కరీంనగర్, జులై 4 : (నేటినిజం ప్రతినిధి) తాటి చెట్టు నుండి పడిపోయి ప్రమాదవశాత్తు మృతి చెందిన కొత్తపల్లి మండలం రేకుర్తి కి చెందిన బత్తిని సత్తయ్య గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సర్వాయి పాపన్న గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యడ గొని బుచ్చయ్య గౌడ్ డిమాండ్ చేశారు. సర్వాయి పాపన్న మోకూదెబ్బ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కత్తి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున సంఘం నేతలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాడగొని బుచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ కులవృత్తిని నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న బత్తిని సత్తయ్య గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి తీవ్ర గాయాలపాలై మరణించడం విచారకరమన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్సిగ్రెషియా అందించాలని , తక్షణ ఆర్థిక సహాయం కింద 25000 మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల కొమురయ్య గౌడ్, చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు బుర్ర రాజయ్య గౌడ్,వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ , గ్రామ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీని కలిసిన టీమిండియా

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టి20 ప్రపంచ కప్ గెలుచుకున్న భారతీయ క్రికెట్ జట్టు గురువారం ఉదయం న్యూఢిల్లీ చేరుకుంది. జట్టు క్రీడాకారులకు ఢిల్లీలోని ఐజిఐ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.నేడు భారత జట్టు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం అయింది. కాగా ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో బిసిసిఐ సన్మాన కార్యక్రమం ఉదనున్నది. అభిమానులకు ముందు వచ్చే వారికే వాంఖేడ్ స్టేడియంలో ప్రవేశం ఉంటుంది. సాయంత్రం 4.00 గంటలకు మొదలవుతుంది. కాగా ట్రాఫిక్ పోలీసులు దక్షిణ ముంబైలోని ఏడు రోడ్లను మూసేశారు. 10 రోడ్లలో పార్కింగ్ ను నిషేధించారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమంజనం, జులై 4 : శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 10 నుంచి 12 వరకు సాక్షాత్కార వైభవోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు.

అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. 10న పెద్దశేష వాహనం, 11న హనుమంత వాహనం, 12న గరుడ వాహనంపై స్వామివారు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

అప్‌తో కాంగ్రెస్‌కు పొత్తు ఉండే అవకాశం లేదు: జైరాం రమేష్

న్యూఢిల్లీ జూలై 4 (ఎక్స్) ప్రెస్ న్యూస్);: హర్యానా, ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) మధ్య పొత్తు ఉండే అవకాశం కనపడడం లేదని, అయితే మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మాత్రం ఇండియా కూటమి కలసికట్టుగా ఎన్నికలను ఎదుర్కొంటుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ గురువారం వెల్లడించారు. రాష్ట్రాలకు చెందిన అసెంబ్లీ ఎన్నికలలో ఏక సూత్రాన్ని ఇండియా కూటమి పాటించబోదని పిటిఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పారు.కాంగ్రెస్ నాయకులు, ఇతర మిత్రపక్షాల నాయకుల మధ్య అంగీకారం కుదిరిన రాష్ట్రాలలో ఇండియా కూటమి సమైక్యంగా పోటీ చేస్తుందని ఆయన అన్నారు. ఇండియా కూటమి ఏ రాష్ట్రాలలో ఎన్నికల పొత్తు కుదుర్చుకుంటుందన్న ప్రశ్నకు జార్ఖండ్, మహారాష్ట్రలో పొత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌లో ఇండియా కూటమి మధ్య పొత్తు లేదని ఆయన చెప్పారు. లోక్‌సభ ఎన్నికలలో హర్యానాలో ఆప్‌కు ఒక సీటు కేటాయించామని, అయితే అసెంబ్లీ ఎన్నికలలో పొత్తు ఉండే అవకాశం లేదని ఆయన చెప్పారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇండియా కూటమి మధ్య పొత్తు ఉండదని ఆప్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పంజాబ్‌లో విడివిడిగా పోటీ చేసిన కాంగ్రెస్, ఆప్ ఢిల్లీలో మాత్రం సీట్లు పొత్తు పెట్టుకున్నాయి. ఈ ఏడాది చివరిలో జార్ఖండ్, హర్యానా, మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

రాగల ఐదురోజులు తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది.అలాగే, పలు చోట్ల ఉరుములు, మెరుపులు, 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాలో భారీ వానలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

బీఆర్ఎస్ కార్యాలయాల్లో ఒక్క ఇటుక కదిలినా.. గాంధీ భవన్ కూడా కూలుతది..

-కాంగ్రెస్ సర్కార్‌కు పెద్ది సుదర్శన్ రెడ్డి వార్నింగ్

వరంగల్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ కార్యాలయాలను టచ్ చేస్తే.. గాంధీ భవన్ కూడా కూలుతది అని కాంగ్రెస్ సర్కార్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల ఇటుక ఒక్కటి కదిపినా.. అక్కడ గాంధీ భవన్‌ను కూడా కూలుతది.. చట్టం ఎవరికైనా సమానమే అని ఆయన స్పష్టం చేశారు. వరంగల్‌లో పెద్ది సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చే కుట్ర చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇవాళ హనుమకొండ జిల్లా కార్యాలయాన్ని టార్గెట్ చేసి నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వమే డబ్బులు కట్టించుకుని గుర్తింపు పొందిన పార్టీలకు స్థలాలను కేటాయించే జీవోను కేసీఆర్ తీసుకురాలేదు. కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని గుర్తించాలి. మీ గాంధీ భవన్ ఎక్కడ్నుంచి వచ్చిందో ఆత్మ విమర్శ చేసుకోండి. స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా గాంధీ ట్రస్టు ఏ స్ఫూర్తితో ఏర్పడ్డదో ఆత్మవిమర్శ చేసుకోండి. హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయానికి ఏది వర్తిస్తే హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు కూడా అదే వర్తిస్తది. ఇక్కడ ఒక్క ఇటుక పెల్ల కదిపిన అక్కడ గాంధీ భవన్ కూలుతుది.. చట్టం ఎవరికైనా సమానమే అని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.ఎన్ఆర్ఆర్ భవన్ కాంగ్రెస్ పార్టీకి ఎలా వచ్చిందో ఆలోచించాలి. యూత్ కాంగ్రెస్‌లో నేను పని చేస్తున్నప్పుడు ఎన్ఆర్ఆర్ భవన్ వద్ద నిలబడి పని చేయించాను. ఎన్ఆర్ఆర్ భవన్ అంటే జిల్లా కాంగ్రెస్ కార్యాలయం. అక్కడ ప్రత్యేకంగా మున్సిపల్ పార్కు, ఫౌంటెన్ ఉండేది. ఆ ఫొటోలను కూడా పంపిస్తాం. పార్టీ కార్యకలాపాలు మాత్రమే నిర్వహించడానికి గుర్తింపు గల రాజకీయ పార్టీలకు నామినల్ రేట్‌కు భూమిని విక్రయిస్తారు. కాంగ్రెస్, టీడీపీ కార్యాలయాలు కూడా ప్రభుత్వ జీవోలకు అనుగుణంగానే వచ్చాయి. కేసీఆర్ మాత్రమే ఇవ్వలేదు. ఉమ్మడి ఏపీలో కూడా పార్టీ కార్యాలయాలకు స్థలాలను కేటాయించారు. 2008లో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తెలంగాణ నడిగడ్డ హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి మెయిన్ రోడ్డులో 10 ఎకరాలు రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్‌కు ఏ విధంగా ల్యాండ్ కేటాయించబడిందో ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఒక ఎకరా వంద కోట్ల విలువ చేసే బోయిన్‌పల్లిలో 10 ఎకరాలు ఏ జీవో ద్వారా అయితే అధికారికంగా ఇచ్చిందో ఆ జీవోను అనుసరించి పార్టీ జిల్లా కార్యాలయాలకు స్థలం ఇచ్చింది. బీఆర్ఎస్ కార్యాలయాల్లో ఒక్క ఇటుక పెల్ల కదిపితే.. గాంధీ భవన్ ఒక్కటే కాదు.. ప్రభుత్వ రేటు ప్రకారం తీసుకున్నా కార్యాలయాలన్నింటినీ టచ్ చేస్తాం.. గుర్తుంచుకోవాలి అని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

డాక్టర్ పునస్కార అందుకున్న రాపల్లి శ్రీధర్ ని సత్కరించిన శివ దీక్ష సత్రం ట్రస్ట్ సభ్యులు

రాజన్న సిరిసిల్ల, జులై 4 :(నేటినిజం ప్రతినిధి): ఆపత్తులు ఉన్న వారిని అపద సమయంలో ఆదుకునే మనసత్వం ఉన్న వేములవాడ సుభాష్ నగర్ కు చెందిన మాజీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు రాపల్లి శ్రీధర్ బెంగళూరులో డాక్టర్ అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం రాపెల్లి శ్రీధర్ ను శివ దీక్ష సత్రం ట్రస్ట్ సభ్యులు భగవంత రావ్ నగర్ లోని వారి ట్రస్ట్ భవనములో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు చేపూరి రవీందర్ మాట్లాడుతూ మా ట్రస్ట్ కోశాధికారి అయినా శ్రీధర్ కు డాక్టర్ అవార్డు రావడం మా ట్రస్ట్ కు గర్వకారణం గా ఉంది మా ట్రస్ట్ మొదటి నుండి మాకు సేవలు అందిస్తున్న శ్రీధర్ కు ఈ అవార్డు రావడానికి తగిన వ్యక్తి అని అన్నారు ప్రధాన కార్యదర్శి సామ వీర రమణయ్య మాట్లాడుతూ శ్రీధర్ మా ట్రస్ట్ కె కాకుండా తను మా లయన్స్ క్లబ్ కు కూడా ఎన్నో సేవలు అందించిన వారికీ అవార్డు రావడం ఆనందంగా ఉంది అన్నారు తను ముందు ముందు మరెన్నో సేవలు చేసే బాధ్యత తన పైన ఈ అవార్డు ఉంచింది అని గుర్తు చేసారు ఈ సందర్భంగా రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం రాజన్న దయతో అవార్డు వచ్చిందని, నాకు సేవ చేసే భాగ్యం కలిగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అన్నారు కార్యక్రమం లో ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్ ట్రస్ట్ సభ్యులు బండ చందు,, చేపూరి గణేష్, ఉప్పుల శ్రీను, కోయినేని అంజయ్య, గోవిందు నాగరాజు,, బోడుసు నర్సయ్య,, చిట్టి రామారావు లు పాల్గొన్నారు,

రైతుల బాగుకోసం, రైతు బంధు, రైతు భీమా, రైతు భరోసా కల్పించాలి

-పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 4 :(నేటినిజం ప్రతినిధి): రైతుల బాగుకోసం, రైతు బందు, రైతు భీమా, రైతు భరోసా కల్పించాలని పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. డిస్టిక్ కోపరేటివ్ అధికారి బుద్దనాయుడు, సూపరిండెంట్ రమ, సీనియర్ ఇన్స్పెక్టర్ రవికుమార్, రైతు బంధు పై రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా డిస్టిక్ కోపరేటివ్ అధికారి బుద్దనాయుడు మాట్లాడుతూ రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి, మహాజన సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు. అనంతరం పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని, వ్యవసాయం చేసే ప్రతీ రైతుకు ప్రభుత్వం నుండి ప్రతిఫలాలు అందాలన్నారు. రైతుల బాగుకోసం, రైతు బందు, రైతు భీమా, రైతు భరోసా కల్పించాలని కోరారు. దేశానికి వెన్నుముక రైతేనని, రైతును రాజుగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు వైస్ చైర్మన్ తుం లక్ష్మికాంతారావు,డైరెక్టర